నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
ప్రకాశం బాపట్ల
బుధవారం 23 ఏప్రిల్ 2025 పేజీలు 8



- కత్తులతో గుర్తుతెలియని దుండగుల దాడి
- ఒంగోలులోని తన కార్యాలయంలో సాయంత్రం ఘటన
- తీవ్ర గాయాలతో ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి
- సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌లు దిగ్భ్రాంతి
- జిల్లా నేతలు, పోలీసు అధికారులతో మాట్లాడిన సీఎం
- పార్టీ అండగా ఉంటుందని బాధిత కుటుంబానికి భరోసా
- రిమ్స్‌కు హుటాహుటీన చేరుకున్న ఎంపి మాగుంట, ఎమ్మెల్యే దామచర్ల, బీఎన్, టిడిపి నేతలు
- దుండగులను పట్టుకోవాలని పోలీసు అధికారులకు ఆదేశం



# టిడిపి నేత వీరయ్యచౌదరి దారుణహత్య

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలులో టిడిపి నాయకులు, మాజీ ఎంపిపి వీరయ్య చౌదరి దారుణ హత్యకు గురైయ్యారు. ఒంగోలు బైపాస్ రోడ్డులో తన కార్యాలయంలో ఉన్న వీరయ్య చౌదరిపై గుర్తు తెలియని యువకులు కత్తులతో దాడి చేసి అతికిరాతకంగా హతమార్చారు. తీవ్రంగా గాయపడిన వీరయ్య చౌదరిని రిమ్స్ వైద్యశాలకు తరలిస్తుండగా మృతి చెందినట్లు సమాచారం. మృతుడు మాజీ ఎమ్మెల్యే ఈదర హరిబాబు స్వయాన మేనల్లుడు, నాగులుప్పలపాడు మండలానికి చెందిన టిడిపి మాజీ ఎంపిపి హత్యకు గురికావడంతో ఒక్క సారిగా అందరిని కలవరుపాటుకు గురి చేసింది. విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని హత్య ప్రదేశాన్ని పరిశీలించి, దర్యాప్తును ముమ్మరం చేశారు.

## హుటాహుటీన రిమ్స్‌కు

విషయం తెలుసుకున్న ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి, సంతనూతలపాడు శాసన సభ్యులు బీఎన్ విజయ కుమార్, ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్‌తో పాటు టిడిపి నేతలు హుటాహుటీనా రిమ్స్ వైద్యశాలకు చేరుకున్నారు. వీరయ్య చౌదరి మృతదేహాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. మృతిపై విచారం వ్యక్తం చేశారు. మృతికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ హత్యా నిందితులను



వెంటనే పట్టుకోవాలని పోలీసు అధికారులకు సూచించారు.

## సీఎం దిగ్భ్రాంతి

సంతనూతలపాడు నియోజకవర్గం టిడిపి నేత, బాపట్ల పార్లమెంట్ అధికార ప్రతినిధి వీరయ్యచౌదరి హత్యను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్రంగా ఖండించారు. ఒంగోలులోని తన కార్యాలయంలో వీరయ్య చౌదరిని దుండగులు అంత్యత కిరాతకంగా నరికి చంపడంపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పార్టీలో వీరయ్య చౌదరి ఎంతో చురుగ్గా ఉండేవారిని, అలాంటి నేతను కోల్పోవడం విచారకరం అన్నారు. ఘటనపై జిల్లా ఎమ్మెల్యేలు, మంత్రులతో సిఎం మాట్లాడారు. పోలీసు అధికారులతోనూ మాట్లాడిన ముఖ్యమంత్రి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వీరయ్య



చౌదరి కుటుంబానికి అండగా ఉంటామని సిఎం అన్నారు.

## షాక్‌కు గురయ్యా: మంత్రి లోకేష్

సంతనూతలపాడు నియోజకవర్గం టీడీపీ నేత, పార్టీ అధికార ప్రతినిధి వీరయ్య చౌదరి హత్య నన్ను షాక్‌కు గురి చేసిందని విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ అన్నారు. ఒంగోలులోని తన కార్యాలయంలో వీరయ్య చౌదరిని దుండగులు అంత్యంత కిరాతకంగా నరికి చంపడం దారుణం. యువగళం పాదయాత్రలో నాతో పాటు అడుగులు వేసిన వీరయ్య చౌదరి పార్టీలో ఎంతో క్రియాశీలకంగా పనిచేశారు. హంతకులపై కఠినచర్యలు తీసుకోవాల్సిందిగా ఇప్పటికే పోలీసు యంత్రాంగాన్ని ఆదేశించామన్నారు. వీరయ్య చౌదరి కుటుంబానికి పార్టీ అండగా నిలుస్తుందన్నారు.

## కలచివేసింది: మంత్రి గొట్టిపాటి

వీరయ్య చౌదరి హత్యను తెలుసుకున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్ హుటాహుటిన ఒంగోలుకు బయల్దేరి వచ్చారు. ఎస్పీ దామోదర్‌తో ఫోన్‌లో మాట్లాడారు. పార్టీకి ఎంతో విధేయుడిగా పనిచేసిన వీరయ్య మరణం కలచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. నిందితులను శిక్షిస్తామని, వీరయ్యచౌదరి కుటుంబానికి అండగా ఉంటామని తెలియజేశారు.

## ప్రత్యేక పోలీసు బృందాలు ఏర్పాటు: ఎస్పీ దామోదర్

ముప్పవరపు వీరయ్య చౌదరి హత్య ఎలా జరిగింది, తదితర విషయాలపై ఎస్పీ దామోదర్ ఆరా తీశారు. ఘటనా స్థలానికి చేరుకున్న ఆయన క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్‌తో క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రత్యేక బృందాల ఏర్పాటుతో పాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి అన్ని కోణాల్లో సమగ్ర దర్యాప్తు చేపట్టినట్టు పేర్కొన్నారు. అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఎఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్‌బాబు, డిఎస్పీ శ్రీనివాసరావు, ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, ఒంగోలు టౌన్ సీఐలు, ఆర్ఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.








# ప్రతి బిడ్డ ఆరోగ్యంగా ఉండాలి

### తల్లి, బిడ్డ ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం పెద్దపీట
### రక్తహీనత లేని జిల్లాగా తీర్చిదిద్దేలా కృషి చేద్దాం
### పౌష్టికాహార పక్షోత్సవాల ముగింపు ర్యాలీలో మంత్రి స్వామి
### ప్రకాశం భవనంలో 'చంటి బిడ్డలకు తల్లులు పాలు ఇచ్చు' గది ప్రారంభం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : అనీమియా లేని జిల్లాగా ప్రకాశం జిల్లాను తీర్చి దిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామంత్రి డా. డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. పౌష్టికాహార పక్షోత్సవాలు ముగింపు సందర్భంగా మంగళవారం ఉదయం మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ఏర్పాటు చేసిన ర్యాలీలో మంత్రి స్వామి, కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, నగర మేయర్ గంగాడ సుజాత, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ, ఐసిడిఎస్ పిడి హేన సుజన, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. వెంకటేశ్వరరావు, డిఆర్ డిఎ, మెప్మా పిడీలు నారాయణ, శ్రీహరి, ఐసిడిఎస, ఆశా కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ, ప్రతిజ్ఞ చేయించారు. ఈ ర్యాలీ కలెక్టరేట్ నుండి మిని స్టేడియం వరకు సాగింది. మంత్రి స్వామి మాట్లాడుతూ బాల్యం చాలా విలువైందని, పుట్టిన ప్రతి బిడ్డ ఆరోగ్యంగా జీవించాలన్నదే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశ్యమన్నారు. ఆరోగ్యమైన జీవితాన్ని పిల్లలకు అందించే లక్ష్యంతో జిల్లాల్లో శిశు, మాతృ మరణాలు తగ్గించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే ప్రకాశం జిల్లాలో బాల్య వివాహాలు ఎక్కువగా వున్నాయని, బాల్య వివాహాలను అరికట్టాల్సిన అవసరం ఉందన్నారు. వీటన్నింటిని సమీకృతం చేసి రోజుకొక అంశతో ఈ నెల 8 తేదీ నుండి ఈ రోజు వరకు 22వ తేదీ వరకు పౌష్టికాహార పక్షోత్సవాలు (పోషణ్ పక్వాడా) ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందన్నారు. బిడ్డ పుట్టిన తరువాత మొదటి 1000 రోజులు చాలా విలువైందని, అ రోజుల్లో పిల్లలకు మంచి పౌష్టికాహారం అందించడం, పిల్లల్లో మనో వికాసం పెంపొందించేలా శిక్షణ ఇవ్వడం, గర్భవతులు, బాలింతలు, కిశోర బాలికల్లో అనీమియా (రక్తహీనత) లేకుండా చేయడం ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశ్యమన్నారు. జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా మాట్లాడుతూ జిల్లాలో ఈ నెల 8వ తేదీ నుండి 22వ తేదీ వరకు 15 రోజుల పాటు రోజుకొక అంశాన్ని తీసుకొని పౌష్టికాహార పక్షోత్సవాలు (పోషణ్ పఖ్వాడా) ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. పౌష్టికాహార పక్షోత్సవాల్లో భాగంగా తల్లిపాలుపై అవగాహన, కౌన్సెలింగ్ ఇవ్వడం, సెక్రటేరియట్ స్థాయి విలేజ్ హెల్త్ శానిటేషన్ న్యూట్రిషన్ డే నిర్వహించడం జరిగిందన్నారు. అనీమియా (రక్తహీనత) లేని జిల్లాగా ప్రకాశం జిల్లాను తీర్చి దిద్దేందుకు అందరి సహకారంతో కృషి చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. తొలుత మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన చంటి బిడ్డలకు తల్లులు పాలిచ్చు గదిని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామంత్రి డా. డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి, జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, నగర మేయర్ గంగాడ సుజాత, జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణలతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా బాలల వనరుల కేంద్రాన్ని మంత్రి డా. బాల వీరాంజనేయ స్వామి సందర్శించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ఫోటో ప్రదర్శనను మంత్రి తిలకించారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# మన వార్డు మన ఎమ్మెల్యేలో వేగేశన నరేంద్రవర్మ

బాపట్ల, మేజర్‌న్యూస్: నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు మన వార్డు మన ఎమ్మెల్యే కార్యక్రమం 35డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు అవుతున్న ఎండ తీవ్రత లెక్క చేయకుండా బాపట్ల పట్టణంలోని 3 వ వార్డులో పర్యటించి, ప్రజల దైనందిన సమస్యలను నేరుగా పరిశీలించారు. ప్రధానంగా వార్డు ప్రజల నుండి వృద్ధాప్య, వితంతు పెన్షన్ మంజూరు కొరకు ఎమ్మెల్యే వద్ద సమస్యను తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు అర్హత కలిగిన వారికి తక్షణమే పెన్షన్ మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్ ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, పంపిణీకి



వేగం చేకూర్చేలా చర్యలు చేపట్టాలని సూచించారు.మురుగు నీటి కాలువలు, డ్రైనేజీ వ్యవస్థ అధ్వానంగా ఉండటంతో కాలువలు నిండిపోయి సురక్షితంగా ప్రవహించని ప్రాంతాల్లో తక్షణ స్పందనతో శుభ్రపరిచే పనులకు ఆదేశాలిచ్చారు. డ్రైనేజీ సమస్యలు ప్రజల ఆరోగ్యంపై ప్రభావం చూపుతున్నందున వెంటనే పరిష్కరం చాలని అధికారులకు స్పష్టంగా తెలిపారు. ప్రత్యక్షంగా ప్రజల సమస్యలను విని, తక్షణమే చర్యలు తీసుకునే చొరవ అధికారులతో సమన్వయం చేసి సమస్యల పరిష్కారానికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. బాపట్ల పట్టణ మున్సిపల్ కమిషనర్ రఘునాథ రెడ్డి,పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు,మాజీ పట్టణ అధ్యక్షులు వడ్లమూడి వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు,తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలకు తదితరులు పాల్గొన్నారు.

## పోలేరమ్మ తల్లి ప్రభకు పూజలు చేసిన ఎమ్మెల్యే



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: కొండపాటూరు శ్రీ పోలేరమ్మ తల్లి తిరునాళ్ళు సందర్భంగా బాపట్ల పట్టణంలోని చీలు రోడ్డు సెంటర్ లో రాములవారి గుడి దగ్గర చీలు రోడ్డు పోలేరమ్మ తల్లి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రభకి ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు. ఈ కార్యక్రమంలో బాపట్ల పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, రియల్ ఎస్టేట్ వ్యాపారి గంటా నవీన్, ప్రముఖ న్యాయవాది బండి రామ్మూర్తి నాయుడు, గంటా శ్రీనివాసరావు, ఆమంచి శ్రీనివాసరావు, శిఖరం శ్రీనివాసరావు, ఉప్పాల శ్రీనివాసరావు, మాడసాని బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులకు శుభాకాంక్షలు తెలిపిన తాండ్ర



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణంలోని కాపు కళ్యాణ మండపం లో జరిగిన బాపట్ల జిల్లా సీనియర్ మాజీ సైనికులు హానరరీ కెప్టెన్ షేక్ అల్లావుద్దీన్ కుమారుడు షేక్ ఫిరోజుద్దీన్, అబ్దుల్ నబీన ల వివాహ రిసెప్షన్ వేడుకలలో పాల్గొని శుభా కాంక్షలు తెలియ జేసిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు. వారితోపాటు బాపట్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు పుట్టా ఆదిశేషా రెడ్డి, మాజీ సైనికులు, అంజుమన్ కమిటీ అధ్యక్షులు రహీమ్ జానీ, సీనియర్ మాజీ సైనికులు, బావుజీ పాలెం సర్పంచ్ నజీర్, ఉమ్మడి గుంటూరు జిల్లా కో ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు సుంకర శేషగిరి రావు, బాపట్ల అసోసియేషన్ ముఖ్య సలహాదారులు తోట దుర్గా రావు, సీనియర్ మాజీ సైనికులు సిహెచ్ వి కృష్ణా రావు, బాలా వెంకట కృష్ణా రెడ్డి, రుక్మధర రావు, డి వెంకటేశ్వర్లు, బొలగని శ్రీనివాసరావు, రాంప్రసాద్ రెడ్డి, వుడా నాగరాజు, కరి సుబ్బారావు, పల్లప్రోలు వాసు, శివ కేశవ రెడ్డి, సింగా రెడ్డి, సింగయ్య, పసుపులేటి ప్రసాద్, ధర్మా రెడ్డి, పోతురాజు రెడ్డి, వీరాస్వామి, కొట్ర శ్రీనివాసరావు, బసివి రెడ్డి, సయ్యద్ అఖిల్, ఖలీల్, అబ్దుల్ రజాక్, నిజాముద్దీన్ మొదలగు మాజీ సైనికులు పాల్గొన్నారు.

## ఘనంగా సీతారాముల 16 రోజులు పండగ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం శృంగార పురం లో వేంచేసి ఉన్నటువంటి సీతా సమేత శ్రీ అభయ కోదండ రామస్వామి వారి దేవాలయంలో శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకొని 16 రోజుల పండగా సందర్భంగా మంగళవారం స్వామివారి పవళింపు సేవ అంగరంగ వైభవంగా జరిగింది. ఈ పూజా కార్యక్రమంలో శృంగారపురం వార్డు మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి పవళింపు సేవకు ప్రత్యేక పాటలు పాడి భక్తి శ్రద్దలతో తిలకించారు. ఒంగోలు రాఘవేంద్ర, తన్నీరు సాంబయ్య, జిట్టా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నేడు నూతన టిడిపి కార్యాలయం ప్రారంభోత్సవం



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామంలో తెలుగుదేశం పార్టీ నూతన కార్యాలయ ప్రారంభోత్సవం జరుగనున్నదని రాష్ట్ర తెలుగు దేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా మంగళవారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధవారం ఉదయం వేమూరు శాసనసభ్యులు,మాజీ మంత్రివర్యులైన నక్కా ఆనందబాబు సువర్ణ హస్తాలతో పార్టీ నూతన కార్యాలయ ప్రారంభోత్సవం జరుగనున్నదని తెలిపారు.ప్రస్తుతం ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయమును మెయిన్ రోడ్ లోని గ్రోమోర్ ఎరువుల కంపెనీ ప్రక్కన గల బొలిశెట్టి వెంకట సునీల్ కుమార్ బిల్డింగు నందలి మొదటి అంతస్థుకు మార్పు చేయడమైనదని సాయిబాబా తెలిపారు.ఈ కార్యక్రమానికి టిడిపి,కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు,అభిమానులు అందరూ విచ్చేసి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సాయిబాబా కోరారు.

## ఆర్మీ రిక్రూట్మెంట్ దరఖాస్తుల గడువు పెంపు: కలెక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్: అగ్ని వీర్ ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ దరఖాస్తుల గడువు ఈనెల 25వ తేదీ వరకు పొడిగించినట్లు జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భారత రక్షణ శాఖ వివిధ దళాల రిక్రూట్మెంట్లో నూతనంగా ప్రవేశపెట్టిన అగ్ని పథకంలో భాగంగా ఆర్మీ నందు ఉద్యోగాల ప్రకటన జారీ అయినదని జిల్లా కలెక్టర్ తెలిపారు. అగ్ని జనరల్ డ్యూటీ, అగ్ని వీర్ టెక్నికల్, అగ్ని వీర్ ఆఫీస్ అసిస్టెంట్ / స్టోర్ కీపర్ టెక్నికల్ అగ్ని వీర్ ట్రేడ్స్‌మెన్ విభాగాలలో ఉద్యోగ నియామకాలు జరుగుతున్నాయని అర్హులైన యువత నుండి ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తున్నారని తెలిపారు. ఈ ఉద్యోగ నియామకమునకు రాత పరీక్షను ఆన్లైన్ ద్వారా జూన్ 2025న నిర్వహించడం జరుగుతుందని, తెలుగు భాషతో పాటు 13 భాషల్లో పరీక్ష నిర్వహిస్తారని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఆసక్తిగల యువకులు 25 ఏప్రిల్ 2025వ తేదీ లోపు www.joinindianarmy.nic.in వెబ్ సైట్ నందు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. నియామక వివరాలను పై వెబ్సైట్ నందు తెలుసుకోవచ్చునని, ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకొని యువత తమ భవితకు మార్గం సులభం చేసుకోవాలని, ఈ నియామకం పారదర్శకంగా జరుగుతుందని, కేవలం ప్రతిభ, మార్కుల ప్రాధాన్యత మేరకే నియామకం జరుగుతుందని, ఎటువంటి మధ్యవర్తుల మాటలు నమ్మవద్దని కోరారు.

## బిఇసిలో కార్యశాల, హ్యాకథాన్ ప్రారంభం



బాపట్ల మేజర్ న్యూస్: బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో స్మార్ట్ మొబిలిటీ, వెహికల్ సేఫ్టీ, ఏ ఐ సిస్టమ్స్ అనే అంశంపై ఐదు రోజుల పాటు జరిగే కార్యశాల, హ్యాకథాన్ - ఎలక్ట్రోహాక్‌ఫెస్ట్ మంగళవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో బాపట్ల ఎడ్యుకేషనల్ సొసైటీ పాలక మండలి సభ్యులు అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు, కార్యదర్శి మానం నాగేశ్వరరావు, సంయుక్త కార్యదర్శి దొడ్డపనేని వెంకయ్య చౌదరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాపట్ల విద్యాసంస్థల అధ్యక్షులు ముప్పాలనేని శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడానికి ఇలాంటి కార్యశాలలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. స్మార్ట్ మొబిలిటీ, వాహన భద్రత, కృత్రిమ మేధస్సు రంగాల్లోని తాజా పరిణామాలపై అవగాహన పెంచుకోవడం ద్వారా విద్యార్థులు భవిష్యత్తులో మంచి ఉద్యోగాలు పొందగలరని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కార్యక్రమ కోఆర్డినేటర్ డాఎం బి. విజయకృష్ణ, డాఎం సి. హెచ్. హరిప్రసాద్, అధ్యాపకులు, విద్యార్థులు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఈ కార్యశాల, హ్యాకథాన్ విద్యార్థులకు ఒక మంచి అనుభవాన్ని అందిస్తుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## రాతి ముఖమండపానికి దాతల విరాళాలు



అద్దంకి, మేజర్‌న్యూస్: శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి ఆలయ రాతి ముఖమండపం నిర్మాణానికి దాతలు విరాళం అందించారు. జె. పంగులూరు మండలం ముప్పవరం గ్రామానికి చెందిన నీటి పంపిణీ సంస్థ మాజీ చైర్మన్ ధూళిపాళ్ల రామచంద్రప్రసాద్-నాగేశ్వరి దంపతులు రూ.1,00,116లు మంగళవారం సహాయ కమిషనర్ తిమ్మానాయుడు కి అందించారు. చినగంజాం మండలం గొనసపూడికి చెందిన దావులూరి చౌదరయ్య-నాగరత్నమ్మ తరపున కుమార్తె-అల్లుడు కాకాని అశోక్ దంపతులు రూ. 1,01,116లు అందించారు. అనంతరం దాతల దంపతులు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానంతరం శేషవస్త్రం, తీర్థప్రసాదాలు అందించినట్లు సహాయ కమిషనర్ ఎం. తిమ్మానాయుడు తెలిపారు.



## జాగృతి విజేతలకు బహుమతులు

కర్లపాలెం, మేజర్‌న్యూస్: స్వామి వివేకానంద ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు తిమ్మరాజు వెంకటసుబ్బరావు అన్నారు.కర్లపాలెం శ్రీ రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో రాజమండ్రి రామకృష్ణ మిషన్ సహకారంతో కర్లపాలెం హైవెండ్ హైస్కూలు,భార్గవి హైస్కూల్ లో జాగృతి పోటీలు నిర్వహించారు. ప్రతిభకనబరచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో హైవెండు హైస్కూల్ చైర్మన్ పెదమల్లు ఉదయచంద్రరావు, డైరెక్టర్ సాయి మహేంద్రబాబు,భార్గవి హైస్కూల్ చైర్మన్ పేరాల వెంకట సురేష్,ప్రిన్సిపాల్ బాపట్ల లక్ష్మి, సమితి ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు,అలపాటి సాంబశివరావు, రావి సుభాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థి దశ నుంచే మొక్కలు పెంచే అలవాటు చేయాలి: గంగాధర్



అద్దంకి, మేజర్ న్యూస్: చిన్నతనం నుంచే విద్యార్థులకు మొక్కలు నాటించే అలవాటు చేయాలని చీరాల ఉపవిద్యాధికారి డి. గంగాధర్ అన్నారు. ప్రపంచధరిత్రీ దినోత్సవం సందర్భంగా పలు ఉన్నత పాఠశాలలను ఆయన మంగళవారం పరిశీలించారు. ఎంఈవో - 2 బి. సుధాకరరావుతో కలిసి తిమ్మాయపాలెం, అద్దంకి బాలికల ఉన్నత పాఠశాలలను పరిశీలించారు. తిమ్మాయపాలెం వద్ద విద్యార్థులు తయారు చేసిన మొక్కల పాదులు, వాటి పేర్లతో కూడిన చిత్రాలను పరిశీలించారు. బాలికల ఉన్నత పాఠశాల వద్ద విద్యార్థినులు ప్రదర్శించిన ప్లకార్డులు పరిశీలించారు. ఎకో క్లబ్ లను చైతన్యం చేయడం ద్వారా మొక్కలు నాటడం, వాటిని సంరక్షించడం వంటి కార్యకలాపాలను విస్తృతం చేయాలన్నారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పెంట్యాల గంగాధర్, కె. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## సర్ ప్లస్(చప్టా) వంతెనకు శంకుస్థాపన



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు గ్రామంలో వెల్లటూరు ఛానల్ సర్ ప్లస్(చప్ట)వంతెన నిర్మాణానికి శంకుస్థాపన బుధవారం జరుగుతుందని డిసి చైర్మన్ వై కరుణ శ్రీ నివాసరావు మంగళవారం తెలిపారు.మాజీ మంత్రివర్యులు, పొలిట్‌బ్యూరో సభ్యులు,వేమూరు నియోజకవర్గ శాసనసభ్యులు నక్కా ఆనందబాబు విచ్చేసి శంకుస్థాపన చేయను న్నారన్నారు.కావున భట్టిప్రోలు మండలం, భట్టిప్రోలు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,రైతులు ఉదయం గం 10 లకు చప్ట వద్దకు రావలసినదిగా కోరుచున్నానని కరుణ తెలిపారు.

# సచివాలయాల ద్వారా సర్వేలు పూర్తి చేయాలి: కలెక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్: గ్రామ సచివాలయం, వార్డు సచివాలయాల ద్వారా నిర్వహించే సర్వేలను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులను ఆదేశించారు. మంగళవారం,స్థానిక కలెక్టరేట్లోని వీక్షణ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా నిర్వహించే వివిధ సర్వేలపై ఆరా తీశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన మనమిత్ర వాట్సాప్ సేవ పోర్టల్ ద్వారా ప్రజలు ప్రభుత్వ సేవలను పొందేందుకు రిజిస్ట్రేషన్ చేయించాలని ఎంపీడీవోలను ఆదేశించారు. సచివాలయ సిబ్బంది వారి పరిధిలోని క్లస్టర్ల లో ఇంటింటికి వెళ్లి అక్కడ వారితో మనమిత్ర యాప్ ద్వారా కలిగే ప్రయోజనాలు తెలియజేసి, వారికి కరపత్రాలు అందజేయాలని అన్నారు. వారి ఫోన్‌లో మన మిత్ర యాప్ ను డౌన్లోడ్ చేయించాల న్నారు. అందులో వారిచే హాయ్ అని టైప్ చేయించాలని అన్నారు. తరువాత వారి ఫోటోను యాప్ లో అప్లోడ్ చేయాలని అన్నారు. ఒకవేళ ప్రజలు వారి యొక్క ఫోటోలను అప్లోడ్ చేయుటకు ఇష్టపడని పక్షంలో వారి ఇంటిని అయినా ఫోటో తీసి అప్లోడ్ చేయాలన్నారు. దాని ద్వారా సర్వే పూర్తి అవుతుందని తెలిపారు. మనమిత్ర యాప్ ద్వారా 210 ప్రభుత్వ సర్వీసులు మే1 నుండి అందుబాటులోకి వస్తాయని అన్నారు. ఒక సచివాలయ ప్రాంతం నుండి వేరొక సచివాలయ ప్రాంతానికి వలస వెళ్లిన వారి యొక్క కుటుంబాల సర్వేను పూర్తి చేయాలన్నారు. ఇంటి వద్ద పని కి సంబంధించిన సర్వే పూర్తి అయినదని, అందులో 125 మందిని గుర్తించడమైనదని, వారిలో ప్రభుత్వం చే నిర్వహించబడిన పరీక్షలో 30 మంది అర్హత పొందియున్నారని వారికి త్వరలో పని కల్పన జరుగుతుందని తెలిపారు. ఆధార్ లేని పిల్లల సర్వేలో 1091 మందికి వెరిఫికేషన్ చేయాల న్నారు. వారికి ఆధార్ ఉందా లేదా, జనన ధ్రువీ కరణ పత్రం ఉన్నాయా లేదా అని చూడాల న్నారు. బర్త్ సర్టిఫికెట్లు ఉండి ఆధార్ లేని వారికి వెంటనే ఆధార్ ఎన్రోల్మెంట్ చేయాలని తెలిపారు. బర్త్ సర్టిఫికెట్ లేని వారు ఆర్డిఓ దగ్గర నుండి ధ్రువీకరణ పత్రం పొంది ఆధార్ ఎన్రోల్మెంట్ చేయాలని తెలి పారు. ఇంటి చిత్రాలు, గృహాల జియో కోఆర్డినేషన్ సర్వేను వేగవంతం చేలన్నారు. సచివాలయాల ద్వారా నిర్వహించే సర్వేలన్నింటిని ఈనెల 30వ తేదీ లోపు పూర్తి చేయాలని ఎంపీడీవోలను ఆదేశించారు. సచివాలయ సర్వీసుల ద్వారా వసూలు చేసిన మొత్తాలను ఎప్పటికప్పుడు బ్యాంకులో డిపాజిట్ చేయాలని, అందుకు సంబంధించి చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోలను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీదారుల ప్రజాభిప్రాయాలపై వారిని సంప్రదించి వారు సంతృప్తిని వ్యక్తపరిచే విధంగా చూడాలని అధికా రులను ఆదేశించారు. ఐ వి ఆర్ ఎస్ ద్వారా వచ్చిన ఫిర్యాదులు మరలా పునరా వృతం కాకుండా చూడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 60 సంవత్సరాల వయస్సు నిండిన వారికి క్రొత్తగా సీనియర్ సిటిజన్ కార్డుల కొరకు యాప్ ను అందుబాటులోనికి తీసుకువచ్చిందని, అందులో 60 సంవత్సరాల పైబడిన వారి వివరాలను నమోదు చేసి వారికి కార్డు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోలను జిల్లా కలెక్టర్ ఆదేశిం చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ మరియు వార్డు సచివాలయ ప్రత్యేక అధికారి విజయలక్ష్మి, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి రాధా మాధవి, రేపల్లె డిఎల్డిఓ పద్మ, చీరాల డి ఎల్ డి ఓ పద్మావతి, అన్ని మండలాల ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# సిహెచ్ఓ సమస్యలు పరిష్కరించాలి: జిల్లా కార్యదర్శి కెఎఫ్ బాబు



ఒంగోలు, మేజర్‌న్యూస్: కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ సిహెచ్ఓలు కలెక్టరేట్ వద్ద జరిగిన ధర్నాలో డివైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి కెఎఫ్ బాబు సంఘీభావం తెలియచేయటం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కె ఎఫ్ బాబు మాట్లాడుతూ సిహెచ్ఓ చేసే ఆందోళన, పోరాటాలకు డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు తెలియచేస్తూ సంఘీభావం ప్రకటీంచటం జరిగింది. వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ, ఆయుష్మాన్ ఆరోగ్యమందర్ ఆంధ్రప్రదేశ్ మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడ్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్‌గా పనిచేస్తున్న వారి డిమాండ్స్ రాష్ట ప్రభుత్వం జోక్యం చేసుకొని వెంటనే పరిష్కారం చేయాలన్నారు. ఆయుష్మాన్ భారత్ నిబంధనల ప్రకారం ఉద్యోగ భద్రత కల్పించాలి, ఎన్‌హెచ్‌యం ఉద్యోగులతో సమానంగా 23శాతం వేతన సవరణ జరగాలి, పని ఆధారత ప్రోత్సాహకాలను క్రమబద్ధరీకించాలి, ఇపిఎఫ్ఓ పునరుద్ధించాలి, క్లినిక్ అద్దె బకాయిలను వెంటనే చెల్లించి క్రమబద్ధరేకరించాలి. నిర్దిష్టమైన జాబ్ చార్ట్ అందించాలి, ఎఫ్ఆర్ఎస్ నుండి సిహెచ్ఓలను మినహాయింపు ఇవ్వాలి, హెచ్ఆర్ పాలసీ, ఇంక్రిమెంట్స్ ట్రాన్స్ఫర్స్, ఎక్స్ గ్రేషియో, పితృత్వ సెలవులు మొదలగునవి అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నగర కార్యదర్శి వై.దానియేలు, సిహెచ్ఓ నాయకులు రాజేష్, రవి, రమేష్, రాపూరి ప్రసన్న కుమార్, వెల్లంపల్లి రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# పటిష్ట పోలీసు బందోబస్తు మధ్య వరహాపురం చెరువు వేలం



వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: పటిష్ట పోలీసు బందోబస్తు మధ్య వరాహపురం ఊర చెరువు వేలం మంగళవారం నిర్వహిం చారు. వరహాపురం గ్రామానికి చెందిన ఊర చెరువు గత 12 ఏళ్లుగా ఆక్రమణలకు గురికాగా పంచాయతీకి రావలసిన ఆదాయం రాకపోవడంతో గ్రామపంచా యతీ సర్పంచ్ మరియు పెద్దలు ఈ విషయాన్ని ఉన్నతా ధికారుల దృష్టికి తీసుకువెళ్లగా పంచాయతీ ఆదాయం సమకూర్చుకునే విధానంలో పంచా యతీని స్వయంగా వేలం నిర్వహించుకోవాల్సిందిగా ఆదేశాలు ఇచ్చారు.అందులో భాగంగా చెరువు ఆక్రమణదారుల నుంచి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పోలీస్ బందోబస్తు మధ్య వేలం నిర్వహించగా పంచాయతీ చెరువులో ఉన్న చేపలు పట్టుకునేందుకు రూ 1,55 లక్షలకు బాలిగ వెంకటేశ్వరరావు పడుకున్నారు.జూన్ 30వ తేదీ లోపు చెరువులో ఉన్న చేపలను పట్టుకుని చెరువును పంచాయతీకి అప్పగించాలని ఆదేశాలు ఇచ్చారు.గతంలో ఈ చెరువు శ్రీ వెంకటరమణా కో-ఆపరేటివ్ ఫ్రెషర్మెంట్ సొసైటీ ఆధీనంలో ఉండగా సొసైటీ నుంచి ఆక్రమణదారులు ఆక్రమించుకొని గత పనుండేలుగా పంచాయతీకి చెందాల్సిన ఆదాయానికి గండి కొట్టారు.ఈ నేపథ్యంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వేలా నిర్వహించామని పంచాయతీ కార్యదర్శి గోపాలకృష్ణ వివరించారు, కార్యక్రమంలో సర్పంచ్ ఎల్లమాటి స్వాతి,పంచాయతీ సిబ్బంది ఉన్నారు, వేమూరు సిఐ, ఎస్ ఐ ల ఆధ్వర్యంలో పూర్తిస్థాయి పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

## కరెంట్ కోతలతో అల్లాడిపోతున్న జనం

బల్లికురవ, మేజర్‌న్యూస్: ఒకవైపు భానుడి ప్రతాపంతో మండుతున్న ఎండలు,ఉక్కపోత,మరో వైపు అప్రకటిత విద్యుత్ కోతలతో జనం అల్లాడిపో తున్నారు.మండలంలో ప్రతిరోజూ సాయంత్రం సమయంలో ఒకసారి, రాత్రి నిద్రించిన తరువాత పలు మార్లు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నారు. పగలు కూడా ఎప్పుడు తీస్తారో,ఎప్పుడు ఇస్తారో తెలియలేని గందరగోళ పరిస్థితి నెలకొంది. గత 15 రోజుల నుండి తీవ్రమైన విద్యుత్ కోతలు కారణంగా చిన్నపిల్లలు, వృద్ధులు, అనారోగ్యంతో ఉన్నవారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోజంతా కష్టపడి ఇంటికి చేరుకున్న కూలీలు రాత్రి సమయంలో కరెంటు పోవడంతో ఉక్కపోత, దోమల దండయాత్ర కారణంగా నిద్ర లేక మళ్లీ ఉదయం తమ పనులకు వెళ్లలేకపోతున్నామని వాపోతున్నారు. కరెంటు కోతలు లేవంటూనే అనధికారిక కోతలు విధిస్తుండడంతో ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి రాత్రి సమయంలో కరెంటు కోతలు లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## విద్యార్థులు పట్టుదలతో సృజనాత్మకంగా లక్ష్యసాధనకు కృషి చేయాలి: ఎస్పీ



బాపట్ల, మేజర్‌న్యూస్: లక్ష్య సాధనలో కృషి, పట్టుదలతో పాటు సృజనాత్మకత కూడా అవసరమని జిల్లా ఎస్పీ తుషార్ డూడి విద్యార్థులకు తెలిపారు. మంగళవారం బాపట్ల జిల్లా ఇంకొల్లులోని ఆదర్శ శ్రీ సాయిరామ పాఠశాలకు చెందిన 60 మంది విద్యార్థులు ఎస్పీని కలిసేందుకు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయానికి వచ్చారు. ఈ విద్యా సంవత్సరంలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రోత్సహించుట కొరకు పాఠశాల యాజమాన్యం వారిని తీసుకొని వచ్చారు. జిల్లా ఎస్పీ విద్యార్థులతో మాట్లాడి వారు ఎంచుకున్న లక్ష్యాల గురించి, ఉపాధ్యాయులు బోధించే విధానం గురించి ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. ఎస్పీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి భవిష్యత్తులో ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని, ఆ లక్ష్యాలను సాధించడం కోసం అనునిత్యం కృషి చేయాలన్నారు. లక్ష్యాలను చేరుకోవడం కోసం పుస్తకాలతో పాటు, జనరల్ నాలెడ్జ్, ఉపాధ్యాయులు నేర్పించే మెలకువలు ఉపయోగించుకుని కృషి చేయాలన్నారు. అనుకున్న లక్ష్యాలను సాధించడానికి కృషి, పట్టుదల అవసరమన్నారు. వీటితో పాటు సృజనాత్మకత మేళవించి కృషి చేస్తే ఆశించిన ఫలితాలు సులభంగా పొందవచ్చునన్నారు. మనం చదువుపై దృష్టి పెడుతూనే నిర్దేశించుకున్న లక్ష్యం వైపు అడుగులు వేస్తూ ఉండాలన్నారు. ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించే క్రమంలో ప్రతి విషయం గురించి పరిశోధనాత్మకంగా విశ్లేషించుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి తన ఎంచుకున్న లక్ష్యాలను సాధించాలని ఎస్పీ ఆకాంక్షించారు. వేసవి సెలవులను ప్రతి ఒక్కరు ఆహ్లాదకరంగా గడిపి రాబోయే విద్య సంవత్సరంలో మరింత ప్రతిభ కనబరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్, డైరెక్టర్ తోటకూర విజయభాస్కర్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అవంతి, శ్రావణి, శ్రీలక్ష్మి, అస్మత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఉద్యమనేత, నిస్వార్ధ సేవకుడు కామ్రేడ్ హనీఫ్: సిపిఐ నేత వై.రవీంద్రబాబు



కనిగిరి, మేజర్‌న్యూస్: తాను నమ్మిన కమ్యునిస్టు సిద్ధాంతాల కోసం తుది శ్వాసవరకు పనిచేసిన ప్రజా ఉద్యమనేత నిస్వార్ధ ప్రజా సేవకుడు కామ్రేడ్ సయ్యద్ హనీఫ్ అని జిల్లా కార్యదర్శి సభ్యులు వై రవీంద్రబాబు అన్నారు. కామ్రేడ్ సయ్యద్ హనీఫ్ 34వ వర్ధంతి వేడుకలను మంగళవారం కనిగిరిలో ఘనంగా నిర్వహించారు. స్థానిక 10వ వార్డులోని హనీఫ్ స్థూపం వద్ద డీహెచ్‌పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పందిటి మోహన్ అధ్యక్షతన వర్ధంతి సభ జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ కనిగిరి మేజర్ గ్రామ పంచాయతికి ఉప సర్పంచ్‌గా 20 ఏళ్లు పనిచేసిన కామ్రేడ్ హనీఫ్ ఎన్నో ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టారన్నారు. తన హాయంలో చేసిన అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలు నేటికి పట్టణంలో ఆనవాళ్లుగా ఉన్నాయని గుర్తు చేశారు.తొలుత సీనియర్ నాయకులు ఎస్‌డీ షౌకత్ అలీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్మికులకు, పేదలకు దుప్పట్లు పంపిణీ, అల్పాహారం ఏర్పాటు, మొక్కలు నాటే కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, ఏఐటీయూసి జిల్లా అధ్యక్షుడు సయ్యద్ యాసీన్, రైతు సంఘం మండల కార్యదర్శి గుజ్జుల బాలిరెడ్డి, ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోతల ప్రభాకర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సీహెచ్ పవన్ కళ్యాణ్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు గూడూరి అబ్రహం లింకన్, చింతం శ్రీను, మాజీ కౌన్సిలర్లు ఎస్‌డీ జిలాని, సయ్యద్ నాయబ్ రసూల్, మదర్ థెరిస్సా సేవా సమితి నాయకులు పసుపులేటి అరుణోధర్, వాగిచర్ల వెంకటేశ్వర్లు, పచ్చవ శేఖర్, ఎల్ఐసీ నారాయణ, చెరుకూరి చిన కాశయ్య, ద్రోణాదుల చెంచులు, పఠాన్ ఖాదర్ ఖాన్, ఎస్‌డీ మౌలాలి, సీపీఐ, ఏఐటీయూసి, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్, రైతు, కూలి సంఘాల నాయకులు సయ్యద్ మౌలాలి, అమ్ముల్లా, సయ్యద్ షరీఫ్, సయ్యద్ ఖాదర్ మస్తాన్, సిద్ధిక్ బాబు, సాదు శ్రీనివాసులు, నాసర్, అశోక్, అర్షద్, పుట్టా సుబ్బారావు, మాచపల్లి పూర్ణచంద్ర రాజు, గూడూరి సురేష్, మీరావలి, కనమర్ల కృష్ణారెడ్డి, ఇమాం హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com


# అదనపు ధాన్యం కొనుగోలుకు చర్యలు : కలెక్టర్

బాపట్ల, మేజర్‌న్యూస్: జిల్లాలో రైతులు పండించిన వరిధాన్యాం కొనుగోలు చేయడానికి ప్రభుత్వం నుండి 30 వేల మెట్రిక్ టన్నులు ఆదనపు లక్ష్యాలను సాధించడానికి చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ లో వరి ధాన్యం కొనుగోలు చేయడానికి తీసుకోవాల్సిన చర్యల పై జిల్లా కలెక్టర్ వ్యవసాయశాఖ అధికారులు, మార్కెటింగ్ శాఖ అధికారులు, రైతు సంఘాలు ప్రతినిధులు, రైతులు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఖరీఫ్, లేట్ ఖరీఫ్ రబీ సీజన్లుతో కలిపి 1లక్ష 80 మెట్రిక్ టన్నులు వరి ధాన్యం దిగుబడులు వచ్చాయని, ప్రభుత్వం జిల్లాలో 30 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందని అని చెప్పారు.



బాపట్ల నియోజకవర్గ పరిధిలో ఇప్పటికే రైతుల నుండి 47 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందన్నారు. బాపట్ల నియోజకవర్గంలో రైతులు వద్ద 47 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం నిల్వలు ఉన్నాయని, ప్రస్తుతం రైతులు పండించిన వరి ధాన్యం పదివేల మెట్రిక్ టన్నుల రైతు సేవ కేంద్రాల ద్వారా కొనుగోలు చేయడానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. గ్రామాలలో రైతు సేవా కేంద్రాలకు ముందుగా ధాన్యం తెచ్చిన రైతుల నుండి ముందుగా పంట కొనుగోలు చేయాలని అన్నారు. రాబోయే సీజన్ లో 5204 బి.పి.టి రకం పంటలు సాగు చేసే విధంగా రైతులు చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులు వరి ధాన్యం లో కొత్త రకాలు పండించే విధంగా వ్యవసాయ శాఖ అధికారుల నుండి సూచనలు సలహాలు తీసుకోవాలని చెప్పారు. రైతులు ఒకే రకమైన పంటలు కాకుండా పంట మార్పిడి విధానానికి వెళ్లాలని సూచించారు. బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ బాపట్ల నియోజకవర్గంలో రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు. బాపట్ల నియోజకవర్గంలో ఖరీఫ్,లేట్ ఖరీఫ్ రబీ తో కలిపి 50 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేయవలసి ఉందన్నారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి, జిల్లా మంత్రులతో కలిసి జిల్లాకు మరో 30 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేయడానికి అదనపు లక్ష్యాలను ఇవ్వవలసిందిగా కోరతామని చెప్పారు. రాబోయే సీజన్ లో డిమాండ్ మేరకు వరి సాగును చేయాలని ఆయన రైతులను కోరారు. జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామకృష్ణ , జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి రమేష్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ,రైతులు, తదితరులు పాల్గొన్నారు.



## కేంద్రమంత్రి భేటీలో ఏపి సీఎం, ఎంపి తెన్నేటి

బాపట్ల, మేజర్‌న్యూస్: కేంద్ర జల శక్తి మంత్రి సిఆర్ పాటిల్ తో మంగళవారం ఢిల్లీలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భేటీ అయ్యారు. సీఎంతో పాటు కేంద్ర మంత్రులు పెమ్మసాని, రామ్మోహన్ నాయుడు, బాపట్ల ఎంపీ లోక్ సభ ప్యానల్ స్పీకర్ తెన్నేటి కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో పోలవరం ప్రాజెక్టు నిధులు, గోదావరి పెన్నా నదులు అనుసంధానం చేస్తూ బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణానికి ప్రతిపాదనలు చర్చించినట్లు బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ పిఏ గరికపాటి అనిల్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఆనందబాబు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వేమూరు మండలం పెరవలి గ్రామానికి చెందిన ఇద్దరు జొన్నకూటి రమా కుమారి,తడికిమళ్ళ భాస్కరరావు,చదలవాడ గ్రామానికి చెందిన కోటారు తేజ వెంకటరాం చరణ్, పెరవలిపాలెం గ్రామానికి చెందిన పుసులూరి రవికిరణ్, చుండూరు మండలం యడ్లపల్లి గ్రామానికి చెందిన వీరంకి నాగలక్ష్మి లు అనారోగ్యంతో ప్రైవేట్ వైద్యశాలల్లో చికిత్స చేఇంచు కున్నారు.చికిత్స కోసం అయిన బిల్లులను వేమూరు నియోజక వర్గ శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు వారి రిఫరెన్స్ లెటర్ ద్వారా సీఎం ఆర్ యఫ్ కార్యాలయానికి పంపించారు.తదుపరి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి చెక్కుల రూపంలో జొన్నకూటి రమకుమారికి రూ 1,24,718 లు తడికిమళ్ళ భాస్కరరావుకు రూ 49,292 లు కోటారు తేజ వెంకటరాం చరణ్‌కు రూ 1,07,400 లు పుసులూరి రవికిరణ్‌కు రూ 30,000 లు, వీరంకి నాగలక్ష్మికి రూ 82,060లు, మొత్తం రూ 3,93,470లు మంజూరు చేసి ఉన్నారు. మంజూరు అయిన మొత్తాన్ని వారికి చెక్కుల రూపంలో శాసనసభ్యులు ఆనంద బాబు మంగళవారం అందించారు.

## యంత్ర పరికరాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



బాపట్ల, మేజర్‌న్యూస్: వ్యవసాయ యాంత్రీకరణ పథకం 2024 – 2025 పథకం ద్వారా వ్యవసాయ యంత్ర పరికరముల పంపిణీ కార్యక్రమం బాపట్ల పట్టణంలోని మార్కెట్ యార్డ్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొని లబ్ధిదారులకు వ్యవసాయ యంత్ర పరికరములను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాతా జయప్రకాష్ నారాయణ, బాపట్ల మండల పార్టీ అధ్యక్షులు ముక్కామల సాంబశివరావు, కర్లపాలెం మండల పార్టీ అధ్యక్షులు ఏపూరి భూపతిరావు, పిట్టలవానిపాలెం మండల పార్టీ అధ్యక్షులు అఫ్జల్, మార్కెట్ యార్డ్ అధికారులు, రైతులు పాల్గొన్నారు.



## యానాదుల సంక్షేమానికి పభుత్వం కట్టుబడి ఉంది

### మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

టంగుటూరు, మేజర్‌న్యూస్: యానాదుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. మంగళవారం ప్రకాశం జిల్లా తూర్పు నాయుడుపాలెంలోని క్యాంపు కార్యాలయంలో యానాది సంఘం ప్రతినిధులు మంత్రిని కలిసి యానాది కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, ప్రిమిటివ్ ట్రైబల్ జాబితాలో తమను చేర్చాలని కోరారు. జనాభా దామాషా ప్రాతిపదికన చట్టసభల్లో యానాది సామాజిక వర్గానికి ప్రాధాన్యతివ్వాలని కోరారు. ఈ మేరకు వారు మంత్రికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ యానాదుల సంక్షేమానికి కూటమి



ప్రభుత్వం కృషి చేస్తోందని, యానాది సామాజిక వర్గానికి అన్ని విధాల ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. యానాదుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని మంత్రి తెలిపారు.

## రగ్బీ నేషనల్ క్రీడలకు ఎంపికైన పాండు నాయక్



### రూ.25 వేలు ఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్యే

గిద్దలూరు, మేజర్‌న్యూస్: అస్సాం రాష్ట్రంలోని డిస్పూర్ పట్టణంలో ఈనెల 25వ తేదీ నుండి 30వ తేదీ వరకు జరగనున్న రగ్బీ నేషనల్స్ క్రీడలకు ప్రకాశం జిల్లా నుండి ఎంపికైన గిద్దలూరు మండలం, వెల్లుపల్లె గ్రామానికి చెందిన కే.శే జరుబుల రమణ నాయక్ కుమారుడు పాండు రంగ నాయక్‌కు క్రీడల్లో పాల్గొనేందుకు ప్రోత్సాహకంగా రూ. 25వేలు ఆర్థిక సాయం అందచేశారు.

## సింగిల్ యూస్ ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలి: ఎస్పీ

బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రతి ఒక్కరూ స్వీయ క్రమశిక్షణ పాటిస్తూ సింగిల్ యూస్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ప్రజలకు సూచించారు. మంగళవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో చెరుకుపల్లిలోని ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ కు చెందిన విద్యార్థులు, నిర్వాహకులు జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందించారు. జిల్లా ఎస్పీ పాఠశాల విద్యార్థులు, నిర్వాహకులు ఏప్రిల్ 22 తేది వరల్డ్ ఎర్త్ డే పురస్కరించుకొని ప్రజలకు పర్యావరణ స్పృహ బాధ్యతను పెంపొందించే లక్ష్యంతో నిర్వహిస్తున్న కార్యక్రమాల గురించి అడిగితెలుసు కున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ వరల్డ్ ఎర్త్ డే ను పురస్కరించుకొని ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు నిర్వాహకులు కలిసి పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యత ప్రజలకు గుర్తు చేసే విధంగా అనేక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల భూమి పై కాలుష్య సమస్య తీవ్రంగా మారిపోయిందన్నారు. ఇది ప్రకృతికి ఎంతో హాని కలిగిస్తుందన్నారు. భూమిని రక్షించడం మన బాధ్యత ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించేందుకు జీవనశైలిలో మార్పులు



తీసుకురావాలన్నారు. పెరుగుతున్న ప్లాస్టిక్ వినియోగం నుండి భూమిపై ఉన్న జీవరాసులు, చెట్లు కాపాడుకోవాలన్నారు. భావితరాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ స్వీయ క్రమశిక్షణ పాటిస్తూ సింగిల్ యూస్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలన్నారు. వాటి స్థానంలో త్వరగా భూమిలో కలిసిపోయే పదార్ధాలతో తయారుచేసే కవర్ లు, సంచులను వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ నిర్వాహకులు ఏడుకొండలు రెడ్డి, వందన శర్మ, సుభాష్ చంద్ర బోస్, శివ ప్రసాద్, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కీటక జనిత వ్యాధుల నియంత్రణ సదస్సు



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చింతల, దోర్నాల సబ్ యూనిట్ పరిధిలోని చిన్న దోర్నాల సచివాలయం, జమ్మి దోర్నాల గ్రామం నందు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ టి.వెంకటేశ్వర్లు, జిల్లా మలేరియా అధికారి నారెడ్ల మధుసూదనరావు ఆదేశాల మేరకు జమ్మి దోర్నాల గ్రామం నందు కీటక జనిత వ్యాధుల నియంత్రణ పద్దతులు గురించి డాక్టరు లక్ష్మీ నారాయణ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. మలేరియా, డెంగ్యూ, చికన్ గున్యా, ఫైలేరియా, మెదడు వాపు వ్యాధుల నివారణకు ఇంట్లో, పరిసరాలలో నిల్వ నీరు లేకుండా చూసుకోవాలని ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలని సూచించారు. పిల్లలు, గర్భిణీ స్త్రీలు, వృద్ధులు వడదెబ్బ తగలకుండా ఉండేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి అని కూడా చెప్పారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మీ నారాయణ, సబ్ యూనిట్ ఆఫీసర్ సి.హెచ్.రమేష్ బాబు, మలేరియా సూపర్వైజర్ కందుల ఇశ్రాయేలు, హెల్త్ అసిస్టెంట్ భరత్ భూషణ్, పి.ఎస్.భవిత, యం.ఎల్.హెచ్.పి, ఆశా కార్యకర్తలు పార్వతి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రామాలయ నిర్మాణానికి మాజీ మంత్రి శిద్దా విరాళం

దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని కెల్లంపల్లి పంచాయతీ పరిధిలోని శ్రీనివాసనగర్‌లో రామాలయం గుడికి రూ. 30వేలు విరాళంను టి.టి.డి మాజీ డైరెక్టర్, యువ పారిశ్రామిక వేత్త శిద్దా సుధీర్ కుమార్ అందచేశారు. గతంలో శ్రీనివాస నగర్ గ్రామస్తులు మాజీ మంత్రి శిద్దా రాఘవ రావు, ఆయన తనయుడు సుధీర్‌ను కలిసి రామాలయం నిర్మాణంనకు సహాయం చేయాలని కోరారు. శిద్దా కార్యాలయం ప్రతినిధి మండాది సుబ్బారావు చేతులమీదుగా గ్రామ పెద్దలకు నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో గాయం వెంకటేశ్వర్లురెడ్డి తాళ్ల



ఇంద్ర సేనరెడ్డి, నాగసాని రఘుపతిరెడ్డి, కర్నాటి సాయికుమార్ రెడ్డి, బొగ్గవరపు సుబ్బారావు పాల్గొన్నారు.

# నూతన ఆర్టీసీ బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే ముత్తుముల



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని ఏపీ ఎస్ఆర్టీసీ ఆవరణంలో డిపోకు నూతనంగా కేటాయించిన బస్సులను గిద్దలూరు శాసన సభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి మంగళవారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి మొదటగా టెంకాయ కొట్టి, రిబ్బన్ కట్ చేశారు. పచ్చజెండా ఊపి, మూడు నూతన ఆర్టీసీ బస్సులను ప్రారంభించారు. అనంతరం మీడియాతో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ 1977లో గిద్దలూరు ఏపీఎస్ఆర్టీసీ డిపో ఏర్పడిందని అప్పట్లోనే జిల్లాలో గిద్దలూరు డిపో ఎంతో ప్రాముఖ్యత సంతరించుకుందని, కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో 3 నూతన ఏపీఎస్ ఆర్టీసీ బస్సులు ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య, ఆర్టీసీ డీఎం చంద్రశేఖర్, జడ్పిటిసి సభ్యులు బుడతా మధుసూదన్ యాదవ్, మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, సొసైటీ బ్యాంకు చైర్మన్ దుత్తా బాల ఈశ్వరయ్య, మండల పార్టీ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, సయ్యద్ శానేశావలి, పట్టణ కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు, ప్రజా ప్రతినిధులు, మాజీ కౌన్సిలర్లు, నాయకులు, మహిళా కార్యకర్తలు, ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు చీమకుర్తిలో ఎస్పీ బాలు విగ్రహావిష్కరణ

### హాజరుకానున్న ఎమ్మెల్యే బిఎన్, డిఎస్పి, సినీ ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు



చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తిలో శ్రీఅభయ కళారాధన సాంస్కృతిక సాహిత్య సేవా సంస్థ, శ్రీ అభయ సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 5 వేల సేవా కార్యక్రమాలు మరియు 30వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్.మద్దాళి మాధవరావు ఆధ్వర్యంలో 23వ తేదీ బుధవారం సాయంత్రం 5 గంటలకు స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద గాన గంధర్వుడు స్వర్గీయ ఎస్పీ బాలసుబ్రమణ్యం విగ్రహావిష్కరణకు ప్రముఖులు హాజరు కానున్నారు. విగ్రహావిష్కరణ ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్, ఒంగోలు డి.ఎస్.పి.,ఆర్ శ్రీనివాసరావు, సినీ సంగీత దర్శకులు మాధవపెద్ది సురేష్,సినీ దర్శకులు ఎన్. హరిబాబు, మరియు ప్రజా ప్రతినిధులు హాజరుకానున్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శ్రీ అభయ కళారాధన సాంస్కృతిక సాహిత్య సేవా సంస్థ, శ్రీ అభయ సేవ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్. మద్దాళి మాధవరావు కోరారు.

## ఘనంగా దగ్గుబాటి పురంధేశ్వరి జన్మదిన వేడుకలు



పొదిలి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతాపార్టీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి జన్మదిన వేడుకలు మంగళవారం స్థానిక బిజెపి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా బిజెపి అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి నాయకులు, కార్యకర్తలు ,అభిమానుల సమక్షంలో పురందేశ్వరి జన్మదిన కేకులు కట్ చేసి నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం దగ్గుబాటి పురందేశ్వరికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా కో కన్వీనర్ ఎస్.డి ఖాదర్ భాష,పట్టణ అధ్యక్షుడు యద్ధం మహేష్, రఫీ, మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన గీతాంజలి గ్రాడ్యుయేషన్ సంబరాలు




పొదిలి, మేజర్‌న్యూస్: స్థానిక గీతాంజలి పాఠశాలలో మంగళవారం నిర్వహించిన గ్రాడ్యుయేషన్ సంబరాలు అంబరాలంటాయి. ఈ సందర్భంగా యూకేజీ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు,నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. విద్యార్థులు ఏకపాత్రాభినయాలు, ప్రత్యేకంగా రామాయణ గాధ చక్కని దృశ్య కావ్యంగా ప్రదర్శించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గీతాంజలి పాఠశాల యాజమాన్యం సెక్రటరీ కరస్పాండెంట్ అండ్ చైర్పర్సన్ డాక్టర్ కె.భాగ్యలక్ష్మి, గీతాంజలి విద్యాసంస్థల డైరెక్టర్స్ దుర్గాప్రసాద్ ప్రజ్వల, అలేఖ్య, డాక్టర్ షేక్ మొహమ్మద్ రఫీ అలాగే డాక్టర్ షేక్ షాహిదా తదితరులు ప్రసంగించారు. అనంతరం ఈ ఏడాది దిగ్విజయంగా యూకేజీ పూర్తి చేసుకున్నటువంటి విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ కార్యక్రమంలో భాగంగా సర్టిఫికెట్స్, పట్టాలను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ప్రశాంతి, బిందు, అధ్యాపకులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఏఎంసీ చైర్మన్‌గా నియమితులైన ఇమాంసాకు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



పొదిలి, మేజర్‌న్యూస్: పొదిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమితులైన మాజీ ఎంపిటిసి డాక్టర్ సయ్యద్ ఇమామ్ సాహెబ్‌ను మంగళవారం స్థానిక విశ్వనాథ పురంలోని ఇమాంస క్లినిక్‌లో టీఎన్ఎస్ఎఫ్ జిల్లాప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ బాషా, టిడిపి నాయ కులు సిద్దిక్‌లు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఇమామ్ సాహెబ్‌కు శాలువా కప్పి సత్కరించి, స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## జాతీయస్థాయి రీజనింగ్ పోటీలకు చీమకుర్తి విద్యార్థి



చీమకుర్తి, మేజర్‌న్యూస్: జాతీయస్థాయి రెజ్లింగ్ పోటీలకి చీమకుర్తి విద్యార్థి ఎంపిక ఈనెల 22 నుంచి 28 వరకు ఢిల్లీలో జరగబోయే స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రెజ్లింగ్ ఛాంపి యన్షిప్ పాల్గొంటాడని కోచ్ ఉమామహేశ్వరరావు తెలియజేశారు. ఈ సందర్భంగా చీమకుర్తి సీఐ ఎం సుబ్బారావు క్రీడాకారులను అభినందించాడు

## వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నాయకులు



పొదిలి, మేజర్‌న్యూస్:వ్యవసాయ మార్కెట్‌కమిటీ చైర్మన్‌గా నియమితులైన మాజీ ఎంపీటీసీ డాక్టర్ సయ్యద్ ఇమామ్ సాహెబ్‌ను మంగళవారం స్థానిక విశ్వనాథపురం లోని ఇమాంస క్లినిక్‌లో మాజీ వార్డు సభ్యులు రోళ్ళ శ్రీను, వెలుగోలు వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు వీరిశెట్టి సురేష్‌లు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం పూలమాలవేసి, శాలువాలు కప్పి, స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందించాలని వారు ఆకాంక్షించారు.

## పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయునికి ఘన సన్మానం



చీమకుర్తి, మేజర్‌న్యూస్: ఎంపీయుపి స్కూల్ చంద్రపాడులో స్కూల్ అసిస్టెంట్ సోషల్ స్టడీస్‌గా పనిచేయుచూ 30-04-2025న ఉద్యోగ విరమణ చేయుచున్న కొంగల వెంకటేశ్వర్లు పదవి విరమణ సన్మాన కార్యక్రమం చంద్రపాడు పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా చీమకుర్తి ఎంఈఓ కే శివాజీ, తాళ్లూరు ఎంఈఓ జి. సుబ్బయ్య, పల్లామల్లి కాంప్లెక్స్ చైర్మన్ రాంబాబు పాల్గొన్నారు. ఎంఈఓ శివాజీ మాట్లాడుతూ నిగర్వి ,స్నేహశీలి, పని పట్ల నిబద్ధత కలిగిన వ్యక్తి కొంగల వెంకటేశ్వర్లు గారు అని అన్నారు. ఎంఈఓ సుబ్బయ్య మాట్లాడుతూ చంద్రపాడు పాఠశాల అభివృద్ధికి కొంగల వెంకటేశ్వర్లు ఎంతో పాటుపడ్డారు అని కొనియాడారు . ఈ కార్యక్రమములో ఏ. పి. టి. ఎఫ్. ప్రకాశం జిల్లా శాఖ బాధ్యులు బి. శేషారావు, పి.శేఖర్‌రెడ్డి, మాకినేని శ్రీనివాసులు, సుభాని పాల్గొని కొంగల వెంకటేశ్వర్లు సంఘం పట్ల చూపిన నిబద్ధతను కొనియాడారు. తదుపరి చీమకుర్తి మండల శాఖ వారు,గ్రామస్తులు కొంగల వెంకటేశ్వర్లుని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు జే యాకోబు, ఏ హరిబాబు, రంగారెడ్డి, ఎం శ్రీనివాసరావు, డి శ్రీనివాసరావు, ఎస్ శ్రీనివాసరావు, రాజేష్, ఆర్ శ్రీనివాసరావు మారుతిబాబు, హనుమంతరావు, గంగాధర్, దాస్, పీర్ అహ్మద్,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు,గ్రామస్తుల,బంధు మిత్రులు పాల్గొన్నారు.

## మానవాళి విముక్తి కోసం పోరాడిన లెనిన్



దర్శి, మేజర్‌న్యూస్: విశ్వ మానవాళి విముక్తి కోసం పోరాడిన మహనీయులు లెనిన్ అని ఎ.ఐ.టి.యు.సి నాయకులు కోటంశెట్టి హనుమంతరావు అన్నారు. దర్శిలో మంగళవారం విఐ లెనిన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమంతరావు మాట్లాడుతూ రష్యాలో మొట్ట మొదటి దోపిడీ కార్మికులు రాజ్యం స్థాపించిన మహనీయుడు లెనిన్ అని అన్నారు. లెనిన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు, సి.పి.ఐ నాయకులు పాల్గొన్నారు.

# నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలి

### మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



టంగుటూరు, మేజర్‌న్యూస్: కొండపి నియోజకవర్గంలో అన్ని గ్రామాలకు ఇబ్బంది లేకుండా మంచినీరు సరఫరా చేయాలని సంబంధిత అధికారులను రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ఆదేశించారు. మంగళవారం తూర్పునాయుడుపాలెంలోని క్యాంపు కార్యాలయంలో కొండపి నియోజకవర్గ గ్రామీణ నీటి సరఫరా అధికారులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రస్తుతం వేసవి దృష్ట్యా నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ప్రజలకు ఇబ్బందులు లేకుండా మంచినీరు అందించాలన్నారు. నియోజకవర్గంలో ఎంత నీరు అవసరం ఉంది, నీటి సరఫరాకు ఏమైనా సమస్యలున్నాయా అని సంబంధిత విషయాలను అధికారులను మంత్రి అడిగి తెలుసుకున్నారు. పాడైపోయిన మోటార్లకు వెంటనే మరమ్మతులు చేయాలన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని, అధికారులంతా బాధ్యతాయుతంగా పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.

# క్రైస్తవ, ముస్లిం మైనార్టీపై దాడులు అరికట్టాలి



చీరాల, మేజర్‌న్యూస్: చీరాల కేంద్రం ప్రభుత్వం అటవీ ఖనిజ సంపదను అంభానీ, ఆధానిలకు కట్టబెట్టేందు కుట్ర పన్ని మావో యిస్టుల పేరుతో ఆదివాసీలపై కేంద్రం జరుపుతున్న సైనిక చర్యలను తక్షణమే ఆపా లని, క్రైస్తవ ముస్లిం మైనార్టీలపై చేస్తున్న దాడులను అరికట్టాలని ప్రజాసంఘాల ఐక్య వేదిక నాయకులు అన్నారు. మంగళవారం పట్టణం లోని సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో ఎరుకల హక్కుల పోరాట సమితి ఎన్.మోహన్ కుమార్ ధర్మ సభా అధ్యక్ష్యతన మార ణకాండకు వ్యతిరేకంగా మాట్లాడు కుందాం రండి కార్యక్రమం ప్రజాసంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన పౌర హక్కుల సంఘం ఉమ్మడి ప్రకాశం జిల్లా సెక్రటరీ వీరాంజనేయులు మాట్లాడుతూ మధ్యభారతంలోని చత్తీస్ గడ్, ఝూర్ఖండ్, మధ్యప్ర దేశ్, మహారాష్ట్ర, ఒరిస్సా రాష్ట్రాలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీల హక్కులను కాలరాస్తూ కార్పొరేట్ శక్తులతో కుమ్మక్కై ఆదివాసీలను అడవికి దూరం చేసే ప్రయత్నం చేస్తూ గత 18 నెలల నుండి మావో యిస్టుల పేరుతో ఆదివా సులను హననం చేయడం అంటే రాజ్యాంగాన్ని కాలరాయడమే అవుతుంది అన్నారు. ఈ సమావే శంలో రాష్ట్ర చేనేత జన సమాఖ్య నాయకులు మాచర్ల మోహన్ రావు, బిసి ఫెడరేషన్ ఊటుకూరి వెంకటే శ్వర్లు, మాజీ ఎంపిపి దామర్ల శ్రీ కృష్ణ, శీలం రవి, జిలాని, బీసీ నాయకులు గుంటూరు మల్లికార్జున రావు, కుంచాల పుల్లయ్య, అర్జున్ రావు, సీనియర్ సిటిజన్ నాయ కులు హరిహర రావు, శర్మ, గాదె హరిహరరావు, బడుగు విమలా కర్,వైసీపీ నాయ కులు రాజ్ కుమార్, పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవ వేడుకలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కంభంపాడు ప్రాథమిక పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలను మంగళవారం ప్రధానోపాధ్యాయురాలు సంజీవరాణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా సర్పంచ్ మర్రి రామయ్య, ఉపాధ్యాయ సిబ్బంది, పియంసి ప్రతినిధులు, విద్యార్థులు కేక్ కటింగ్ చేసి పంచుకున్నారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సమాజం అభివృద్ధి చెందాలంటే విద్యతోనే సాధ్యమని ప్రతివిద్యార్థి కష్టపడి చదువుకుని అభివృద్ధి చెంది ఉన్నతస్థాయిగా అన్నిరంగాల్లో రాణించాలని అదేవిధంగా ప్రభుత్వాలు విద్యారంగానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చి పాఠశాలల అభివృద్ధికి విద్యార్థుల సంక్షేమాభివృద్ధికి కృషిచేస్తున్నట్లు పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు నిర్వహించడం అభినందనీయమని ఉపాధ్యాయులకు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, పియంసి కమిటీ ప్రతినిధులు, గ్రామస్థులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వచ్ఛభారత్‌లో కదిరి బాబురావు కళాశాల విద్యార్థులు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని శీలంవారిపల్లె గ్రామంలో కదిరి బాబురావు వ్యవసాయ కళాశాలలో నాలుగవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు విద్యాభ్యాసంలో భాగంగా నిర్వహిస్తున్న జాతీయ సేవాపథకం కార్యక్రమంలో రెండవరోజు మంగళవారం పరిసరాల పరిశుభ్రత స్వచ్ఛ భారత్ స్వచ్ఛఆంధ్ర కార్యక్రమం యన్‌యస్‌యస్ ప్రోగ్రాం ఇంచార్జి,అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీవిద్య అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో శుభ్రత పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం గ్రామంలో రహదారులు శుభ్రంచేసి మురుగు నీరు నిల్వలు లేకుండా రహదా రుల వెంబడి పిచ్చిమొక్కలు తొలగించి అనంతరం బ్లీచింగ్ పౌడర్ చల్లారు. గ్రామస్థులతో మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత ప్రతిఒక్కరి బాధ్య తగా గ్రహించి స్వచ్ఛభారత్ స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో భాగస్వామ్యం కావా లని శుభ్రత పరిశుభ్రతకు తీసుకోవలసిన అంశాలను వివరించారు. ఈ కార్యక్ర మంలో వ్యవసాయ కళాశాల సిబ్బంది, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## పేరాల పోలేరమ్మను దర్శించుకున్న ఆమంచి



చీరాల రూరల్, మేజర్‌న్యూస్: పట్టణంలోని పేరాల హరిప్రసాద్ నగర్‌లో వేంచేసి ఉన్న శ్రీ పోలేరమ్మ తల్లి అమ్మవారి 50వ తిరునాళ్ల ఉత్సవాలు మంగళవారం వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ నేత ఆమంచి కృష్ణమోహన్ ఆలయం వద్ద చేరుకొని పోలేరమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయ కమిటీ ప్రతినిధులు ఆమంచికి సాదర స్వాగతం పలికారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: వాహన చోదకులు, ప్రయాణికులు దాహార్తిని తీర్చేందు కు మండలంలోని వేంపాడులో గ్రామ టిడిపి ఆధ్వర్యంలో చలివేంద్రం ను ఏర్పాటు చేశారు. దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఆదేశాలతో చలివేంద్రం ఏర్పా టు చేసినట్లు టిడిపి నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మేదరమెట్ల కొండల రావు, తెలుగు యువత నాయకులు మేదరమెట్ల రమేష్, బోడపాటి శ్రీను, బోడపాటి వెంకటరావు, గోపనబోయిన ఆనందరావు, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాలకు సేవలందించిన సిబ్బందికి అభినందనలు



మార్కాపురం, మేజర్‌న్యూస్: గత కొద్దిరోజులుగా ఈ నెల 12 నుండి పశ్చిమ ప్రకాశం మార్కాపురం పట్టణంలో వెలసిన ప్రతి ఇంటి ఇలవేల్పు అయినటు వంటి శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా మార్కాపురం పట్టణంలో వివిధ శాఖల సిబ్బంది రాత్రి పగలు తేడా లేకుండా నిద్రాహారాలు మాని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తమ శక్తికి మించి సేవలందించిన వారందరికీ ముఖ్యంగా పట్టణంలోని పోలీస్ శాఖ వారు శాంతి భద్రతలకు ఎటువంటి నష్టం జరగకుండా, ట్రాఫిక్ అంతరాయం జరగకుండా పర్యవేక్షిం చిన డీఎస్పీ నాగరాజుకి, సిఐ సుబ్బారావుకి, ఎస్సైలు రామ్మోహన్ రావు అంకమ్మ రావు సైదా బాబులకి, ఇతర ప్రాంతాల నుండి వచ్చి బందో బస్తు నిర్వహించిన పోలీస్ సిబ్బందికి, జనసేన పార్టీ తరు పున మార్కాపురం నియోజ కవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే మార్కాపురం మున్సిపల్ శాఖ శానిటరీ సిబ్బం దికి, పారిశుద్ధ కార్మికులకు, స్వచ్ఛందం గా, అన్న వితరణ, ఫలహారాలు, మజ్జిగ ప్యాకెట్లు సకాలంలో ప్రజలకు అందించి తోడ్పడిన ప్రతి ఒక్క దాతకు ఇమ్మడికాశీనాథ్, ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు.



## గొట్టిపాటి శ్రీకృష్ణకు పితృ వియోగం

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండల జనసేన పార్టీ అధ్యక్షులు గొట్టిపాటి శ్రీకృష్ణ తండ్రి పెద్ద నాంచారయ్య స్వర్గస్తులైనారు. పార్థివదేహానికీ ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మరాజు,కర్లపాలెం మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు యేపూరి భూపతి రావు, కర్లపాలెం జడ్పిటిసి పిట్ల వేణుగోపాల్ రెడ్డి, కర్లపాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు షేక్ బాజీ, కర్లపాలెం పంచాయతీ ఉప సర్పంచ్ పఠాన్,యూనిట్ ఇంఛార్జి మద్దిబోయిన బుల్లియ్య, కర్లపాలెం ఎస్సి అధ్యక్షులు కుమ్మరికుంట దాస్, బాపట్ల నియోజకవర్గ ఐటిడిపి ఉపాధ్యక్షులు ఆట్ల బాల శంకర్ రెడ్డి, మండల ఐటిడిపి నెంబర్ మేకల యిర్మీయా, కర్లపాలెం మండల జనసేన ఉపాధ్యక్షులు చిలకల సురేంద్ర, ఇనగంటి కిరణ్, మహిళా మండలి నాయకులు ఇనగంటి సునీత తదితర నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. శ్రీకృష్ణకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## ఒలంపియాడ్‌లో విజేతలకు బహుమతి ప్రధానోత్సవం




అద్దంకి, మేజర్‌న్యూస్: పట్ట ణం లోగల శ్రీ చైతన్య విద్యార్థు లు ఐ ఎన్ టి ఎస్ ఓ లెవల్ - 2 పరీక్షలలో అత్యధిక ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు బహు మతుల ప్రధానోత్సవ కార్యక్రమం మంగళవారం పాఠశాల ఆవర ణలో జరిగింది. అందులో గ్రాండ్ ప్రైజ్ ల్యాబ్ ట్యాప్ ను తోట రోహిత్ మధురమ్, ట్యాబ్ ను ఆళ్ళ ఆశ్రిత - (3వతరగతి విద్యార్థి) సొంతం చేసుకున్నారు. ఇవికాక ద్వితీయ బహుమతులు - 2, తృతీయ బహుమతులు - 2, 4 వ బహు మతి ఇద్దరు, 5వ బహుమతి - ముగ్గురు, ప్రత్యే క బహుమతులు - 8, పార్టిసిపెంట్స్ బహుమ తులు - 100, బంగారు పథకములు- 159, వీటితో పాటు సర్టిఫికెట్స్ కూడా విద్యార్థులు సాధించారు. బహుమతులను పాఠశాల ప్రధా నోపాధ్యాయులు కే రవీంద్రబాబు చేతులమీ దుగా విజేతలకు అందించారు. విద్యార్థులు ఒలంపియాడ్‌తో పాటు మిగిలిన అన్నీ రంగాలో కూడా వారి ప్రతిభను చాటాలని విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏజిఎం అంజయ్య, ఆర్. ఐ అనీల్ కుమార్, కో ఆర్డినేటర్ జి.శ్రీనివాస్ రావు, వైస్ ప్రిన్సిపాల్ అంజూమ్, డీన్ కోటయ్య, సిబ్యాచ్ ఇంచార్జ్ గిరిబాబు, ప్రైమరీ ఇంఛార్జ్ విజయలక్ష్మి, సురేఖ, రాధ, ఏ.ఓ. నారాయశాస్వామి, తదితర ఉపాధ్యాయ, ఉపాద్యాయిని బృందం పాల్గొని విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్‌గా బాలఈశ్వరయ్య నియామకం



గిద్దలూరు, మేజర్ న్యూస్: మండలంలో కాపు సామాజిక వర్గానికి చెందిన నేత టిడిపి నాయకులు కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్‌గా దుత్తా బాలఈశ్వరయ్య నియామకం అయ్యారు. ముత్తుముల అశోక్ రెడ్డి విజయంలో 25 సంవత్సరాల తర్వాత గిద్దలూరు గడ్డపై తెలుగుదేశం జెండా ఎగురువేయుటకు కృషిచేసిన నిత్య కృషీవలుడు, అనునిత్యం అందరి మన్ననలు పొందుతూ అహర్నిశలు పార్టీ విజయం కోసం కృషి చేసిన సందర్భంగా గిద్దలూరు కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్‌గా నియమితుల య్యారు. ఈ సందర్భంగా నాపై ఎంతో నమ్మకం ఉంచి చైర్మన్‌గా పదవి అందించినందుకు రైతులకు అన్నివేళలా అందుబాటులో ఉండి వారి అభివృద్ధికి సంక్షేమానికి కృషి చేస్తానని, గిద్దలూరు శాసనసభ్యులు అశోక్ రెడ్డికి ప్రత్యేక శభాకాంక్షలు తెలియజేశారు.

## పాఠశాలలను సందర్శించిన సిఎంఓ శ్రీనివాసరెడ్డి



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: నిజాం పట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సీఎంఓ శ్రీనివాసరెడ్డి మంగళవారం సందర్శించారు పాఠశాలలో ఉన్న సర్వేపల్లి రాధాకృష్ణ విద్యామిత్రా స్టాక్ పాయింట్ ను ఆయన పరిశీలించి మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరానికి విద్యార్థులకు రెండు రోజుల్లో నోటు బక్స్ వస్తాయని వాటిని మీరంతా స్టాక్ పాయింట్ లో భద్రపరిచి పాఠశాల పునర్వ ప్రారంభం నాటికి ప్రతి విద్యార్థికి బుక్స్ కిట్లు అందించాలని ఆదేశించారు. ఆయన వెంట ఎంఈఓ శేషు గోపాలం, ఎం ఆర్ సి లు, సీఆర్పీలు, సిబ్బంది ఉన్నారు.

## వైద్యసేవల వివరాలు నమోదు చేయాలి: వేణు



అద్దంకి, మేజర్ న్యూస్ వైద్యఆరోగ్య శాఖ ద్వారా ప్రజలకు అందుతున్న సేవల వివరాలను ప్రతి నెలా 5వ తేదీ లోపు జిల్లా కార్యాలయానికి అందించాలని కుటుంబసంక్షేమ గణాంకాధికారి వేణు అన్నారు. అద్దంకి గీతా మందిరం వద్ద క్లస్టర్ పరిధిలోని మోదేపల్లి, కొరిశపాడు, ప్రాసంగుల పాడు, మేదరమెట్ల, కాకానిపాలెం, గాజులపాలెం, కో-లొకేటెడ్ అద్దంకి పీహెచ్సీల్లో పని చేసే ఎఎన్ఎంలు, ఏం ఎల్ హెచ్ సి, సూపర్వైజర్లకు శిక్షణా కార్యక్రమం మంగళవారం జరిగింది. ఆరోగ్య నిర్వహణా విదానం, చిన్నారుల వైద్యం అంశాలపై ఆయన మాట్లాడారు. కేంద్రంతో అనుసందానమైన వైద్యవిధానాన్ని అందరూ అనుసరించాలన్నారు. మారుతున్న విధానాలకు అనుగుణంగా సిబ్బంది పనితీరు మెరుగు పరచుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యాధి నిరోధక టీకాల నియంత్రణ అధికారి డాక్టర్ మనోజ్ ప్రద్యోత్, డాక్టర్ శ్రీహర్ష, డాక్టర్ బాలరాజు, డాక్టర్ హరికృష్ణ, డాక్టర్ జయసింహ, డాక్టర్ అనీష్, డాక్టర్ అక్షిత తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సైకిళ్ళు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బిఎన్



చీమకుర్తి, మేజర్‌న్యూస్: మండలంలోని పల్లమల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏపీ మిడ్ వెస్ట్ గ్రానైట్ సేవ కార్యక్రమంలో భాగంగా 45 మంది విద్యార్థులకు స్థానిక శాసనసభ్యులు బి.ఎన్.విజయ్‌కుమార్ చేతుల మీదుగా సైకిలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయకుమార్ మాట్లాడుతూ విద్యాభివృద్ధి కోసం సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్న ఏపీ మిడ్ వెస్ట్ గ్రానైట్ క్వారీ యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో మిడ్ వెస్ట్ మేనేజర్ అంబటి శ్రీనివాసరావు, ఏపీఎండీసీ డైరెక్టర్ నతానియేల్, చీమకుర్తి తహసిల్దార్ బ్రాహ్మయ్య, టీడీపీ సీనియర్ నాయకులు మన్నం ప్రసాద్, మండల పార్టీ అధ్యక్షులు గొట్టిపాటి రాఘవరావు, ఎం.ఇ.ఓ., స్కూల్ ప్రిన్సిపాల్ అన్నంనేని రాఘవయ్య, కరిచేటి వెంకటేశ్వర్లు, అంకయ్య, శ్రీనివాసరావు, వేల్పుల శ్రీనివాసరావు, మండల నాయకులు, గ్రామ నాయకులు, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలకు డాక్టర్ మొర్రి పిచ్చయ్యకు ఆహ్వానం



గిద్దలూరు, మేజర్ న్యూస్: ఏలూరు పట్టణం లోని మహాలక్ష్మి గోస్వామి కళ్యాణ మండపంలో మే నెల 11, 12 తేదీలల్లో రెండు రోజులపాటు ప్రపంచ తెలుగుసాహితీ సంబ రాలు నిర్వహిం చనున్నారు. శ్రీశ్రీ కళా వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు కత్తిమండ ప్రతాప్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ సంబరాలకు గిద్దలూరు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పొదిలికొండ పల్లెలో పనిచేస్తున్న ప్రముఖ రాష్ట్ర ఉత్తమ హిందీ ఉపాధ్యాయులు డాక్టర్ మొర్రి. పిచ్చయ్యకు ఆహ్వానం అందింది. ఈబృహత్తరమైన ప్రపంచ తెలుగు సాహితీ సంబరాల కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ఈ లేఖలో తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ మొర్రి పిచ్చయ్యకు పలు ఉపాధ్యాయ సంఘాలు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమం పాల్గొనడానికి అవకాశం కల్పించిన శ్రీ శ్రీ కళావేదిక సభ్యులకు పిచ్చయ్య ధన్యవాదాలు తెలిపారు.

## ఏపివోగా బాధ్యతలు చేపట్టిన మహాలక్ష్మి



పొదిలి, మేజర్ న్యూస్: పొదిలి ఏపీఓగా వై మహాలక్ష్మి మంగళ వారం బాధ్యతలు చేప ట్టారు. ఇప్పటివరకు ఏపీవోగా బాధ్యతలు చేప ట్టిన వెంకట్రావు బదిలీపై వెళ్లారు. ఆయన స్థానం లో కొండేపి ఏపీవోగా విధులు నిర్వహిస్తున్న మహాలక్ష్మి పొదిలి ఏపీవోగా బాధ్యతలు చేపట్టారు. ఏపీవోగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన మహాలక్ష్మిని సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి శుభా కాంక్షలు తెలియ జేశారు.

## తూగుట్ల వారి వివాహ మహోత్సవానికి హాజరైన మాజీ ఎమ్మెల్యేలు అన్నా, జంకే



పొదిలి, మేజర్‌న్యూస్: స్థానిక విశ్వనాధపురంలో మంగళవారం తూగుట్ల లక్ష్మీ నరసారెడ్డి, సుమతిల కుమార్తె వివాహ మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వివాహ మహోత్సవ వేడుకల్లో గిద్దలూరు, మార్కాపురం మాజీ ఎమ్మెల్యేలు అన్నా వెంకట రాంబాబు, జంకె వెంకటరెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై నూతన వధూవరులు భువన చంద్రిక, నాగార్జునరెడ్డిలకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు.

## ఘనంగా పురంధేశ్వరి పుట్టినరోజు వేడుకలు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఆంధ్ర రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పురంధేశ్వరి పుట్టిన రోజు సందర్భంగా గిద్దలూరు పట్టణంలో భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, జిల్లా ఎస్సీ మోర్చ ప్రధాన కార్యదర్శి మట్టేమల్ల పుల్లయ్య, పట్టణ ఉపాధ్యక్షులు కొప్పరపు నాగేశ్వరరావు, పట్టణ ఉపాధ్యక్షులు కొప్పరపు వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు కమలపాటి చంద్ర మోహన్, పట్టణ జనరల్ సెక్రటరీ మునగనూరి రామకృష్ణ, శివపురం రవి, పట్టణ ట్రెజర్ నూకల శ్రీనివాసులు, గర్రె శ్రీధర్, సూరే రామ చంద్రుడు, మునగ నూరి సత్యనారాయణ తదితరులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఒంగోలు పార్లమెంట్ ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు పురంధేశ్వరి నాయకత్వంలో రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ ఎంతో అభివృద్ధి చెందింది అని అటువంటి నాయకత్వంలో పని చేయడం గర్వంగా ఉంది అని,వారికి ఆ భగవంతుడు సంపూర్ణ ఆయు ఆరోగ్యాలు ప్రసాదించాలని ఈ సందర్భంగా కోరుకున్నారు.

# రైలు కిందపడి ప్రేమికుల ఆత్మహత్య

**చీరాల ఏరియా వైద్యశాలకు మృతదేహాలు తరలింపు**
**చిన్నగంజాం రైల్వే ఓవర్ బ్రిడ్జి వద్ద ఘటన**




చిన్నగంజాం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చిన్నగంజాం ప్రేమ వివాహానికి కుటుంబ పెద్దలు అంగీకరించరేమో అన్న భయంతో ఓ ప్రేమికుల జంట రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడ్డారు. చినగంజాం మండలం రైల్వే బ్రిడ్జి సమీపంలో మంగళవారం వేకువ జామున జరిగింది. చీరాల రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చిన్న గంజాం మండలం కొత్తపాలెంకు చెందిన జాహ్నవి (19), మణికంఠ రెడ్డి (21)లు ఇద్దరు చదువు కుంటున్నారు. అయితే వీరిద్దరు ఒకే గ్రామానికి చెందిన వారు కావడంతో వారి మధ్య ఏర్పడిన పరిచయం ప్రేమగా మారింది. అయితే తన ప్రేమ విషయాన్ని కుటుంబ సభ్యులకు చెబితే అంగీకరిస్తారో లేదో అనే భయంతో ప్రేమికులిద్దరూ ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిసింది. సంఘటనా స్థలంలో మృతులు ప్రయాణించిన ద్విచక్ర వాహనాన్ని పోలీసులు గుర్తించారు. సమాచారం అందుకున్న చీరాల రైల్వే పోలీసులు మృతదేహాలు ఏరియా వైద్యశాలకు తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఫిజియోథెరపిపై అవగాహన



వెలిగండ్ల,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా పర్యవేక్షణలో హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్‌కి చెందిన ఫిజియోథెరపీ డాక్టర్ వెంకట రమణ ఫిజియోథెరపీపై సచివాలయ సిబ్బందికి అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిజియోథెరపీ అనేది శారీరక కదలికలను మెరుగుపరచడం ద్వారా ఆరోగ్య సమస్యలను చికిత్స చేయడానికి, నివారించడానికి ఉపయోగ పడుతుందని తెలిపారు. ప్రతి సచివాలయ సిబ్బంది ఫిజియోథెరపీపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా, ఫిజియోథెరపీ డాక్టర్ వెంకటరమణ, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## దేవస్థానంలో చలివేంద్రం ప్రారంభం

చీమకుర్తి, మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీ అభయాంజనేయ స్వామి వారి దేవస్థానం నందు వాటర్ డిస్పెన్సర్ ను దాతలు కడవా రామకృష్ణ అధ్యక్షులు రోటరీ క్లబ్ ఆఫ్ చీమకుర్తి. కందుకూరి వెంకట సుధాకర్‌రావు, సెక్రటరీ రోటరీ క్లబ్ ఆఫ్ చీమకుర్తి వారిచే చలివేంద్రం, ప్రారంభించడం జరిగింది. ప్రతి సంవత్సరం వేసవి కాలం నకు చలివేంద్రమునకు కావలసిన మంచినీరు బూచేపల్లి నాగలక్ష్మి సమర్పించుచున్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షులు పోకూరి రామకృష్ణారెడ్డి, సభ్యులు, రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ సత్యం, దేవస్థానం అర్చకులు శేష శ్రీధర శర్మ, దేవస్థాన అధ్యక్షులు పుత్తూరి ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి పులిపాటి సాంబశివరావు, ఉపాధ్యక్షులు నారాయణ వెంకట్రావు, గుద్దంటి పవన్ కుమార్, గుద్దంటి నరేష్, గుద్దంటి గోపినాథ్ పాల్గొన్నారు.

## మనం భూమిని కాపాడితేనే మన భవిష్యత్ భద్రం



కనిగిరి, మేజర్‌న్యూస్: ప్రపంచ ధరిత్రి దినోత్సవం సందర్భంగా కనిగిరి పట్టణంలోని వైష్ణవి మహిళా డిగ్రీ కళాశాలలో మంగళవారం కళాశాల కరస్పాండెంట్ రామన విజయలక్ష్మి అధ్యక్షతన కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ధరిత్రి దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. మన గ్రహాన్ని పర్యావరణ సమస్యల నుండి రక్షించుకునే బాధ్యతను మనమందరం తీసుకోవాలని కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్, న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్ పిలుపునిచ్చారు. భూమి దినోత్సవం రోజున మనందరి బాధ్యత భూమిని కాపాడటమేనని అన్నారు. మానవుడు తన జీవనశైలిలో కొన్ని మార్పులు చేసుకోవాలని ముఖ్యంగా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడమే తొలి అడుగని ఇంట్లోనే మొదలుపెట్టి ప్లాస్టిక్ ప్రత్యామ్నాయాలను అన్వేషించాలని కోరారు. ఈ సందర్భంగా పారా లీగల్ వాలంటీర్, గుడ్ హెల్ప్ డైరెక్టర్ మంద్రు రమేష్ బాబు మాట్లాడుతూ భూమిని కాపాడుకొనే దిశలో వాతావరణ మార్పు, కాలుష్యం నివారణ, అడవుల పెంపకం, జీవవైవిధ్యంపై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపిడివో

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలోని రామగోపాలపురం, రామలింగాపురం గ్రామ పంచాయతీలో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా, ఉపాధి హామీ ఏపిఓ శ్రీనివాస్ నాయక్‌తో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పనుల్లో ఎటువంటి అవకతవకలు జరగడానికి వీలు లేదని మస్టర్లలో ఎటువంటి అవినీతి జరగకూడదని ప్రభుత్వం నిర్ణయించిన కొలతల ప్రకారం పనిచేయాలని ఉపాధి కూలీలకు సూచించారు. అనంతరం పంచాయతీలో నిర్మిస్తున్న నీటి తొట్లను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా, ఉపాధి హామీ ఏపీవో శ్రీనివాస్ నాయక్, ఫీల్డ్ అసిస్టెంట్ బాలాజీ, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే దామచర్ల



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రజల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం తొలి ప్రాధాన్యత ఇస్తున్నట్లు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ అన్నారు. ఒంగోలు నియోజకవర్గ పరిధిలో 22 మంది సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరు అయ్యాయి. మంగళవారం ఒంగోలు టిడిపి కార్యాలయంలో రూ 20,86,000 రూపాయల చెక్కులను ఎమ్మెల్యే దామచర్ల లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఉన్నారు.

## అంబేద్కర్ నాటకం పోస్టర్ ఆవిష్కరణ



ఒంగోలు, మేజర్‌న్యూస్ : కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం సామాజిక చైతన్య సాంస్కృతిక ఉత్సవాలు – 2025 ఆధునిక రంగస్థలం అరుగు పైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవిత చిత్రం, కళారూపకం మే8 ఒంగోలు అంబేద్కర్ భవనం కలెక్టర్ ఆఫీస్ ఎదురు, మే 9 మద్దిపాడు నటరాజ కళాక్షేత్రం పంచాయతీ ఆఫీస్ దగ్గర జరిగే నాటకాలను జయప్రదం చేయాలని కోరుతూ కెవిపిఎస్ ప్రకాశం జిల్లా కమిటీ ముద్రించిన పోస్టర్‌ను కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రఘురామ్, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వేసపోగు మోజేష్, జె. సంజీవరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఒంగోలులో జేసి మెడికల్ కోడింగ్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ ప్రారంభం

### బ్రోచర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలులో జేసి మెడికల్ కోడింగ్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ ప్రారంభం అయ్యింది. కోచింగ్‌కు సంబంధించిన బ్రోచర్‌ను ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ ఆవిష్కరించారు. మంగళవారం ఒంగోలులోని ఆయన నివాసంలో ఇన్‌స్టిట్యూట్ నిర్వహకులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం పుష్ప గుచ్చం అందజేసి కోచింగ్ సెంటర్ గురించి వివరించారు. కందుకూరు పట్టణంలో 9 నెలల క్రితం ఇన్‌స్టిట్యూట్‌ను స్థాపించినట్లు ఎమ్మెల్యేకు వివరించారు. ఈకొద్ది సమయంలోనే 70 మందికి పైగా ఉద్యోగాలు సాధించినట్లు పేర్కొన్నారు. రెండో బ్రాంచ్‌గా ఒంగోలు నగరంలో ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యేకు తెలిపారు. ఈ సందర్భంగా ఇనిస్టిట్యూట్ నిర్వహకులను అభినందించారు. ఈ సందర్భంగా ఇన్‌స్టిట్యూట్ ఛైర్మన్ చిన్న మాట్లాడుతూ అతి తక్కువ ఫీజుతో 100 శాతం ప్లేస్మెంట్స్ కూడా కల్పిస్తున్నట్లు తెలిపారు. సిపిసి, సిసిఎస్ సర్టిఫికేషన్ ట్రైనింగ్ కూడా ఇస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.





## పొగాకు రైతులను ఆదుకుంటాం

### పొగాకు వేలం కేంద్రాన్ని సందర్శించిన మంత్రి డోల శ్రీబాలవీరాంజనేయస్వామి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : పొగాకు రైతులను అన్ని విధాల ఆదుకుంటామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. మంగళవారం ఉదయం ఒంగోలులోని పొగాకు వేలం కేంద్రాన్ని మంత్రి డా. డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి, సంతనూతలపాడు శాసనసభ్యులు బిఎన్ విజయ కుమార్‌తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా పొగాకు కొనుగోళ్ల గురించి బోర్డు అధికారులను అడిగి తెలుసుకున్నారు. కొనుగోళ్లలో ఎదురవుతున్న ఇబ్బందులు, ధరల గురించి రైతులు, రైతు సంఘ నాయకులతో మాట్లడారు. ఈ సందర్భంగా మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి విలేకరులతో మాట్లాడుతూ ఎక్కువగా నో బిడ్లు వస్తున్నాయని దీని వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కర్నాటకలో పొగాకు కొనుగోళ్లు ముగిశాయని ఈ నేపథ్యంలో ఇక్కడ కొనుగోళ్లను వేగవంతం చేయాలని అన్నారు. లోగ్రేడ్ ఎక్కువగా తిరస్కరణకు గురవుతున్నాయని ఈ విషయంలో రైతులకు న్యాయం జరిగే విధంగా చర్యల తీసుకుంటామన్నారు. నోబిడ్లు, ధరల గురించి కొనుగోలుదారులతో ఒక సమావేశం ఏర్పాటు చేసి తగు నిర్ణయం తీసుకుంటామన్నారు. గతంలో కూడా ధరలు లేని పరిస్థితుల్లో తమ ప్రభుత్వం రైతులకు అండగా నిలబడిందన్నారు. ఇప్పుడు కూడా రైతుల నష్టపోకుండా అన్ని విధాల ఆదుకుంటామన్నారు.

## నిరుపేదల జీవనోపాధి ఉపాధి హామీ పథకం: కలెక్టర్



బాపట్ల మేజర్‌న్యూస్: ఉపాధి హామీ పథకం కింద అధికారులు విస్తృతంగా పనులు గుర్తించి, నిరుపేదలకు జీవనోపాధి కల్పించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఆదేశించారు. ఉపాధి హామీ పథకం అనుసంధానంతో చేపడుతున్న అభివృద్ధి పనులపై జిల్లా, మండల స్థాయి అధికారులతో మంగళవారం స్థానిక కలెక్టరేట్లో సమీక్ష నిర్వహించారు. వీక్షణ సమావేశం ద్వారా క్షేత్రస్థాయి అధికారులతోను మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాలలో వలసలు పూర్తిగా నివారించాలంటే నిరుపేదలకు జీవనోపాధి చూపాలని కలెక్టర్ తెలిపారు. ఉపాధి హామీ పథకం ద్వారా అభివృద్ధి పనులు విస్తృతంగా చేపట్టాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో చెరువులు, పంట కాల్వల పూడికతీత, మరమ్మతులు చేయాలని, అభివృద్ధి పనులు వేగంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రతిరోజు బాపట్ల జిల్లాలో 50 వేల పని దినాలు దాటేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. లక్ష్యాలకు మించి పనులు చేయాలని అధికారులను ఆదేశించారు. ఏడాదిలో 73 లక్షల పని దినాలు కల్పించాలనే లక్ష్యంతో అధికారులు పనిచేయాలన్నారు. నిరుపేదలకు పని కల్పిస్తే జిల్లా జిడిపి పెరుగుతుందనే విషయాన్ని అధికారులు గుర్తించాలన్నారు. యంత్రాలతో పని చేస్తే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చుండూరు మండలంలో పనుల పురోగతి లేకపోవడం ఏమిటని సంబంధిత ఎంపీడీవోను కలెక్టర్ నిలదీశారు. కథలు చెప్పడంమాని, క్షేత్రస్థాయిలో సమస్యలను పరిష్కరించాలన్నారు. లక్ష్యాలను 50% చేరుకోలేకపోవడం ఏమిటని ప్రశ్నించారు. యద్దనపూడి, వేమూరు మండలాలలోనూ పురోగతి లేకపోవడం ఏమిటని వివరాలు అడిగి తెలుసుకున్నారు. దొంగ మాస్టర్లు వేస్తున్నారనే ఆరోపణలు వినపడుతున్నాయని, వాటిపై విచారణ అధికారులను నియమిస్తాం, క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలిస్తానని చెప్పారు. ఉపాధి హామీ పనులలో అవినీతి, అక్రమాలు జరిగితే కఠినంగా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అక్రమాలకు తావులేకుండా చిత్తశుద్ధితో అధికారులు పనిచేయాలని మార్గ నిర్దేశం చేశారు. ఉపాధి హామీ పనుల అనుసంధానంపై అధికారులకు కనీసం అవగాహన లేకపోవడం ఏమిటని పలువురిని నిలదీశారు. మీరు పనిచేస్తున్న విధుల పట్ల కనీసం అవగాహన లేకపోతే ఎలా పని చేస్తారు, నిబద్ధతతో పనిచేయాలని మందలించారు. ఉపాధి హామీ పథకం అనుసంధానంతో ఉద్యాన పంటలు లక్ష్యం మేరకు నాటాలని చెప్పారు. పంట కాల్వలలో నీరు లేనప్పుడే పనులు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో డ్వామా పిడి విజయలక్ష్మి, ఎంపీడీవోలు, ఏపీవోలు, తదితరులు పాల్గొన్నారు.

## బ్యాటరీ దొంగలు అరెస్ట్

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: సెల్ టవర్ బ్యాటరీలు దొంగలను అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ కె.కమలాకర్ తెలిపారు. కారుమంచి ఖాసీం, షేక్ జాన్ వలి, షేక్ జీయలుద్దీన్, కాటూరి జాలయ్యను వేంపాడు జంక్షన్ వద్ద అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. నిందితులు ముండ్లమూరు మండలంతోపాటు బాపట్ల జిల్లాలోని చిన్న గంజాం, ఇంకొల్లు, పర్చూరు మండల లో కూడా సెల్ టవర్ బ్యాటిరిలను చోరీ చేసినట్లు ఎస్ఐ తెలిపారు. వారి వద్దనుండి 4,440000 రూపాయలు విలువ కల్గిన చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ కమలాకర్ తెలిపారు.




## జూలైలో భారత రాజ్యాంగం కనీస అవగాహనపై వక్తృత్వ పోటీలు: చుండూరి రంగారావు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : భారత రాజ్యాంగంపై అవగాహన తోని ప్రజలు తమ హక్కులపై అవగాహన కలిగి ఉంటారని ప్రకాశం జిల్లా అభివృద్ధి వేదిక అధ్యక్షులు చుండూరి రంగారావు పేర్కొన్నారు. జూలై మాసంలో విద్యార్థులకు, యువతకు భారత రాజ్యాంగం కనీస అవగాహన అనే అంశంపై ప్రకాశం జిల్లా అభివృద్ధి వేదిక, ఓపిడిఆర్ రాజ్యాంగ హక్కుల పరిరక్షణ వేదిక, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే వకృత్వము పోటీలకు జిల్లాలోని కొన్ని పాఠశాల విద్యార్థులను, యువతను సమయత్తం చేసేందుకు పలు పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా అభివృద్ధి వేదిక అధ్యక్షులు చుండూరి రంగారావు, రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ పి పేరయ్య, ఓపిడిఆర్ రాష్ట్ర అధ్యక్షులు చావలి సుధాకర్‌రావు, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు, ధూళిపాళ్ల వెంకటేశ్వర్లు, రవీంద్రభారతిస్కూల్ ఉపాధ్యాయులు శ్రీను బృందం ఒంగోలులోని పాఠశాల ప్రధానోపాధ్యాయులను కలిసి పలు పుస్తకాలను అందజేశారు.

సూర్య
www.suryaa.com
బుధవారం
23 ఏప్రిల్ 2025



# ప్రజలకు వడదెబ్బపై అవగాహన: డాక్టర్ ప్రవీణ్‌కుమార్

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: గ్రామాలలోని ప్రజలకు వడ దెబ్బ గురుంచి అవగాహన కల్పించాలని, వడ దెబ్బకు గురి అయితే తీసుకో వలిసిన చర్యలు గురుంచి ఆశలకు మారెళ్ల పి.హెచ్.సి వైద్యధికారి సిహెచ్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశాలు సిబ్బంది సమావేశాన్ని డాక్టర్ సిహెచ్ ప్రవీణ్ కుమార్ మంగళవారం నిర్వహించారు ఈ సందర్భంగా డాక్టర్ ప్రవీణ్ మాట్లాడుతూ వేసవిలో వడదెబ్బ వేడి దెబ్బ గురించి ప్రజలకు ఆరోగ్య విద్య బోధించాలని ఎవరు ఒక్కరు కూడా వడదెబ్బ వలన కానీ వేడి దెబ్బ వల్ల కానీ మరణించరాదని



ఆదేశించారు. అదేవిధంగా సిబ్బందికి సిఐటిబి అనే టీబి వ్యాధి గురించి టెస్టింగ్ డోస్‌లను అందచేశారు. గ్రామ ప్రజలందరినీ కూడా ఈ టీబీ వ్యాధి గురించి అప్రమత్తులు చేయాలని ఈ సందర్భంగా తెలియజే శారు సిబ్బందికి మందులు పంపిణీ చేశారు. ప్రతి గ్రామంలో కూడా ప్రతి ఆశా కార్యకర్త వద్ద అంగన్వాడీ కేంద్రాల్లో ఉండాలని అదేవిధంగా ఓఆర్ఎస్ కేంద్రాలను ప్రారంభించి ప్రజలకు ఆరోగ్య విద్య బోధించి కూలి పనులకు వెళ్లే వారికి, అదేవిధంగా ఉపాధి హామీ పనులకు వెళ్లే వారికి తప్పనిసరిగా ఈ ఓఆర్ఎస్ వినియోగం గురించి బోధించాలని వేసవిలో ప్రతి ఒక్కరూ కూడా కనీసం మూడు నుంచి ఐదు లీటర్లు నీరు తాగాలని దీనికై విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ అధికారి డి వెంకట్రావు హెల్త్ ఎడ్యుకేటర్ కె.ఏ.రాజు, హెల్త్ సూపర్వైజర్స్ సిహెచ్ నాగేశ్వరరావు, ఏ.అంజమ్మ, ఆశాలు, ఏఎన్ఎంలు సిబ్బంది పాల్గొన్నారు.

## పోలేరమ్మ తల్లి ప్రభకు పూజలు చేసిన విన్నకోట



బాపట్ల మేజర్ న్యూస్: పోలేరమ్మ తల్లి అమ్మవారి ప్రభ కు ప్రత్యేక పూజలు చేశారు బాపట్ల జనసేన నాయకులు విన్నకోట సురేష్. కొండపాటూరు శ్రీ పోలేరమ్మ తల్లి తిరుణాళ సందర్భంగా చీలు రోడ్డు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటుచేసిన ప్రభ వద్ద అమ్మవారికి జనసేన నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలేరమ్మ తల్లి చల్లని చూపు ప్రజలందరిపై ఉండాలని, అమ్మ దీవెనలతో మన ప్రాంతం అంత సస్యశ్యామలమై పాడిపంటలతో వర్ధిల్లాలని, ఆ తల్లి అనుగ్రహంతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని కోరుకున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి గుంటుపల్లి తులసి కుమారి, బాపట్ల నియోజకవర్గ జనసైనికులు పసుపులేటి మహేష్, విష్ణుమొలకల చంద్రమోహన్, పడమటి ధర్మారావు గౌడ్, కామిశెట్టి సాయిబాబు, సంగీత ఏసోబు, అంకిరెడ్డి అనూష్, దాసరి వినోద్, నవబోతు తేజ, తిరుమలశెట్టి సాగర్, దేగల అజయ్, మడసాని బాలాజీ, కంచర్లపల్లి నరేంద్ర, దండుప్రోలు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



## భూతాపాన్ని నియంత్రించాలి


బాపట్ల, మేజర్‌న్యూస్: నానాటికి అధికమవుతున్న భూతాపం వల్ల, కొన్నాళ్లకు భూగోళం మనుగడ ప్రశ్నార్థకమవుతుంది. హరిత జీవనశైలిని అలవర్చుకొని, భూమిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉంది అని జిల్లా అటవీశాఖ అధికారి ఎల్ భీమయ్య చెప్పారు. మంగళవారం ధరిత్రి దినోత్సవం సందర్భంగా ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. సహజ వనరులను విచ్చలవిడిగా కొల్లగొట్టడం మాని, భావితరాల వారి అవసరాలను దృష్టిలో ఉంచుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎస్ ఎం జి జూనియర్ కళాశాలలో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ జి దుర్గా ప్రసాదరావు అధ్యక్షత వహించారు. పుడమి తల్లి హక్కులపై అందరూ అవగాహన పెంచుకొని, వాటి పరిరక్షణకు పాటు పడాలని ఫోరం కార్యదర్శి డాక్టర్ పిసి సాయిబాబు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇంకా ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నాగమణి, హైస్కూల్ హెచ్ ఎం రమా దేవి, అధ్యాపకులు డాక్టర్ అబ్దుల్ కలాం, భాస్కర రావు, చిత్రకారుడు జీవి, సీనియర్ సిటిజన్స్ నాయ కులు డాక్టర్ దేవవరం, జీవి బ్రహ్మం, నరసింహారావు, సత్యనారాయణ రాజు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## వందే భారత్ రైలు బాపట్లలో నిలుపుదల చేయాలి



బాపట్ల మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం భవనంలో బాపట్ల పౌర సమైక్య సభ్యులు మంగళవారం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సికింద్రాబాద్ నుండి తిరుపతి వెళ్ళు వందే భారత్ ఎక్స్ప్రెస్ బాపట్లలో తప్ప అన్ని జిల్లా కేంద్రాల్లో ఆగుతున్నది. బాపట్లలో కూడా ఆగేలా చర్యలు తీసుకోమని బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్ ని జూన్ 2024లోనే పౌర సమాఖ్య కోరింది. చీరాలలో ఆపేలా ఎంపీ చర్యలు తీసుకున్నారనే వార్త ఆశ్చర్యం కలిగించింది. మరొకసారి పరిశీలించి జిల్లా కేంద్రమైన బాపట్లలో ఆగేలా చర్యలు తీసుకోవాలి. బాపట్ల స్టేషన్ లో మధ్యలో రద్దయిన రైళ్ళని పునరుద్ధరించాలి. అలాగే ఉప్పరపాలెం, కంకటపాలెం గేట్ల వద్ద ఆర్వోబిలు గాని, లేక పరిమిత అండర్ బ్రిడ్జిలు గాని నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని బాపట్ల పౌర సమాఖ్య సభ్యులు కోరారు. హెవీ వెహికల్స్ పోవుటకు జమ్ములపాలెం, గుంటూరు రోడ్లలోని ఆర్వోబి లను ఉపయోగించుకోవచ్చు అని తెలియ జేశారు. పౌర సమాఖ్య సభ్యులు కారుమంచి విజయకుమార్, జమృద్ బాషా, కందుల రమణకుమార్, జి. వేంకటేశ్వర్లు, డాక్టర్ పిసి.శాయి బాబు, తోట రామాంజనేయులు పాల్గొన్నారు.

## వధూవరులకు శుభాకాంక్షలు తెలిపిన తాండ్ర



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం కమ్మ కళ్యాణ మండపం లో జరిగిన చేజర్ల నారాయణ రెడ్డి కుమారుడు విష్ణు వర్ధన్ రెడ్డి నవ్య తేజశ్రీ ల వివాహ రిసెప్షన్ వేడుకలలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు. కార్యక్రమంలో బాపట్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు పుట్టా ఆదిశేషారెడ్డి, మిరియాల సుబ్బారావు, విశ్వనాథ్, రఘు, బొడ్డు అంకిరెడ్డి మొదలగు వారు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై అవగాహన అవసరం




భట్టిప్రోలు,మేజర్ న్యూస్: మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో మంగళ వారం ఆంధ్రప్రదేశ్ ప్రకృతి వ్యవసాయ విభాగం పై అవగాహన కార్య క్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన రేపల్లె వ్యవసాయ సహాయ సంచాలకులు విజ యబాబు మాట్లాడుతూ కనీసం 10 మందిలో ఒకరు ప్రకృతి వనసాయ పద్ధతులను పాటించడం వల్ల నికర ఆదాయం పెంచుకోవచ్చు నన్నారు.ఆరోగ్య పరిరక్షణకు, భూసార పరిరక్షణకు,పర్యావరణ పరిరక్షణకు రైతులందరూ పాటుపడాలన్నారు. మండల వ్యవసా యాధి కె.లక్షీల ప్రసన్న మాట్లాడుతూ పచ్చిరొట్ట విత్తనాలు,జీవన ఎరువులు వాడడం ద్వారా భూమిని సారవంతం చేసుకోవచ్చని, తగిన మోతాదు రసాయన ఎరువులు వాడాలని. ఇష్టానుసారంగా వాడరాదని తెలియజేసారు. ఎంపీపీ దావూరి లలితకుమారి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఇంటి పరిధిలో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసుకోవాలని తెలియజేశారు. జడ్పీటీసీ తిరువీదుల ఉదయభాస్కరి మాట్లాడుతూ కృతిమ ఎరువులు, పురుగుమందులు వాడకం తగ్గించి కషాయాలు,పశువులు ఎరువులు వాడకం పెంచే విధంగా రైతుల్లో అవగాషన కల్పించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏపిఎం శ్రీమన్నారాయణ,ఎన్ ఎఫ్ ఏ,ప్రకృతి వ్యవసాయంకి సంబంధించి మాస్టర్ ట్రైనీలు, గ్రామవ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

## భాజపా జిల్లా అధ్యక్షుడిగా బంగారుబాబు ప్రమాణ స్వీకారం



బాపట్ల, మేజర్‌న్యూస్: భారతీయ జనతా పార్టీ బాపట్ల జిల్లా నూతన అధ్యక్షుడుగా అద్దంకి కి చెందిన కొండముది బంగారు బాబు పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆదోని నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే పార్థసారథి హాజరయ్యారు. ముందుగా స్థానిక భావనారాయణ స్వామి దేవస్థానం లో ప్రత్యేక పూజలు నిర్వహించి రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు దగ్గుపాటి పురంధరేశ్వరి జన్మదినం సందర్భంగా పట్టణ బీజేపీ ఆద్వర్యంలో పోలేరమ్మ తిరునాళ్ళ కు వెళ్ళు భక్తులకు పులిహోర ప్రసాదం పంపిణీ చేశారు. అనంతరం కాపు కళ్యాణమండపం లో అట్టహాసంగా జరిగిన ప్రమాణస్వీకార కార్యక్రమంలో నూతన జిల్లా అధ్యక్షులు గా కొండముది బంగారు బాబు చేత పదవీ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అధిష్టానం నాపైన ఉంచిన నమ్మకం ప్రకారం పార్టీ బలోపేతానికి శాయశక్తులా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ అధ్యక్షుడు యార్లగడ్డ లక్ష్మీ నారాయణ, జిల్లా ఇంచార్జి కృష్ణారెడ్డి, ఓ బి సి మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గోపి శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంకట రమణ రావు, మంగతాయారు, పార్లమెంట్ కన్వీనర్ హేమంత్ కుమార్, పట్టణ, మండల అధ్యక్షులు బాల నారాయణ, పేరిరెడ్డి, శ్రీనివాస రాజు, బాబూ నాగేంద్ర, మామిడి రమేష్ కుమార్, కొత్రా రామకృష్ణ, జిల్లాలోని అన్ని నియోజకవర్గాల బీజేపీ శ్రేణులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు పరిశీలన



దర్శి, మేజర్‌న్యూస్: మున్సిపల్ పరిధిలోని 20వ వార్డులో గల చింతలపాలెం కు త్రీఫేస్ కరెంటు అందించే క్రమంలో భాగంగా ఏర్పాటు చేస్తున్న త్రీఫేస్ కరెంట్ లైన్ పనులను మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పిచ్చయ్య మాట్లాడుతూ ఈ వేసవిలో విద్యుత్ అంతరాయం లేకుండా ఉండేందుకే త్రీ ఫేస్ కరెంటును ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధి పనులు పరిశీలించి వారికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఉమామహేశ్వరరావు, ఎలక్ట్రిక్ ఏఈ అంకబాబు, 20వ వార్డు కౌన్సిలర్ కనకం శ్రీను, నక్క రంగా, పలువు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## దళితుల గ్రామ బహిష్కరణ న్యాయమా సారూ..?



చీరాల రూరల్, మేజర్‌న్యూస్: చీరాల రూరల్ పిఠాపురంలో దళితులను గ్రామ బహిష్కరణ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ దళిత బహుజన పార్టీ ఆద్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ జిలాని తహసీల్దారు గోపిక్రిష్ణకు వినతి పత్రం అందిజేశారు. జిలానీ మాట్లాడుతూ ప్రజల మాన ప్రాణాలను రక్షించాల్సిన ప్రభుత్వం అధికారులు నేటికీ గ్రామాలలో బహిష్కరణలు జరుగుతుంటే ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. దళితుల గ్రామ బహిష్కరణ కు కారణమైన దుండగులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రహమాత్, సుభాన్, వెంకటేశ్వర్లు, మధు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## మహిళలకు కుట్టుమిషన్ శిక్షణ



దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహిళలు ఆర్థికంగా ఏదిగేందుకు పలు పథకాలను ప్రవేశ పెడుతున్నారని మహిళలు వాటిని ఉపయోగించుకోవాలని బిసి కార్పొరేషన్ ఈడి యం.వెంకటేశ్వర్లు అన్నారు. కుటుంబానికి చేదోడుగా ఉండేలా ప్రభుత్వం కుట్టు మిషన్లు శిక్షణ ఇస్తుందని అన్నారు. అందులో భాగంగా దర్శి మండలంలో రెండు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఒకటి దర్శి సచివాలయం వన్ పరిధిలో దర్శి మున్సిపాలిటీలోని మహిళలు శిక్షణ పొందుటకు శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. రెండవది దర్శి సచివాలయం 2 దర్శి మండలంలోని అన్ని గ్రామపంచాయతీలోని మహిళలు శిక్షణ పొందుటకు ఏర్పాటు చేశామన్నారు. ఈ శిక్షణ కేంద్రాన్ని బీసీ కార్పొరేషన్ ఈడీ ఎం.వెంకటేశ్వర్లు శిక్షణ తరగతులను పరిశీలించి తగు సూచనలు జారీ చేశారు. శిక్షణ తరగతులకు హాజరయ్యే వాళ్ళు 75 శాతం హాజరు శాతం ఉంటేనే ఉచితంగా కుట్టు మిషన్ అందజేయటంతో పాటు భవిష్యత్తులో వారికి స్వయం స్వశక్తితో ఎదిగేందుకు వీలుగా రుణాలు మంజూరు చేస్తాం అని తెలిపారు. శిక్షణ కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా మౌలిక సదుపాయాలు ఉండేలాగ చూడాలని అధికారులకు ఆదేశించి ఉన్నారు. ఈ కార్యక్రమంలో దర్శి యంపిడిఓ ఎల్.కృష్ణమూర్తి, నగర పంచాయతీ కమిషనర్ మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛభారత్‌లో క్విస్ ఎన్‌సిసి విద్యార్థులు



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రపంచ ధరిత్రి దినోత్సవం సందర్భంగా ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాల ఎన్‌సీసీ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళవారం ధరిత్రి దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎన్‌సీసీ క్యాడెట్లు కళాశాల దగ్గర్లోని కొన్ని ప్రాంతాలను శుభ్రం చేశారు. చెత్తను ఏరేసి, మొక్కలను నాటారు. అనంతరం భూమిని, పర్యావరణాన్ని కాపాడాలని ప్రతిజ్ఞ చేసి, అందరికీ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎన్ సీసీ క్యాడెట్లను విద్యాసంస్థల అధినేత డాక్టర్ సూర్య కళ్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ శ్రీ గాయత్రి అభినందించారు. భూమిని కాపాడుకోవడం మనందరి బాధ్యత అని చెప్పారు. ప్రతి ఒక్కరు పర్యావరణాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఎన్‌సీసీ ఇంఛార్జ్ డాక్టర్ వాసుబాబు, ఎన్‌సీసీ ఇన్‌స్ట్రక్టర్ రమణయ్య, క్యాడెట్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉప్పుగుండూరు పోలేరమ్మ తిరునాళ్లు



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని ఉప్పుగుండూరు గ్రామంలో వెయించిన శ్రీ పోలేరమ్మ తల్లి అమ్మవారి తిరునాళ్ళ మహోత్సవము మంగళవారం నాడు రాత్రి అత్యంత వైభవంగా పొట్టేళ్ల విద్యుత్ ప్రభలతో జరిగింది. పలు శతాబ్దాలుగా ఆనవాయితీగా కొనసాగుతూ వస్తున్న అమ్మవారి తిరునాళ్లు యాదవ సామాజిక వర్గానికి చెందిన వారి ఆధ్వర్యంలో సుమారు 16 విద్యుత్ ప్రభలతో గ్రామంలో జాతర నిర్వహించినట్లు పోలేరమ్మ ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. సన్నాయి డప్పు వాయిద్యాలతో, వీర తాళ్ళ మోతలతో హుషారుగా నెలకొల్పే యువత నాట్యాలతో గ్రామ దేవత కొలుపులు అంగరంగ వైభవంగా జరిగాయి. కార్యక్రమంలో పలువురు అమ్మవారి ముక్కుల నిమిత్తం వారు వారి ప్రభలతో అమ్మవారి జాతరలో పాల్గొనడం జరిగింది. ఆ సామాజిక వర్గానికి చెందిన పలువురు భక్తులు పొట్టేళ్ల ప్రభలతో తమ మొక్కులను చెల్లించుకున్నారు. బుధవారం నాడు అమ్మవారికి పొంగళ్ళు నైవేద్యాలతో తిరుణాల ముగినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# హజ్ యాత్ర కమిటీలో అర్హులైన వారిని నియమించాలి



మార్కాపురం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 16వ తేదీన ఏపీ హజ్ కమిటీలో 13 మంది సభ్యులను నామినేట్ చేస్తూ ఉత్తర్వులను జారీ చేసింది. రాష్ట్రంలోని ముస్లిమ్ జనాభాలో కొన్ని వేలమంది ఉన్న ముఫ్తీ, ఆలిం, హాఫీజ్ పండితులలో అనుభవం కలిగిన ముగ్గురికి స్థానం కల్పించగా పోగ వారి బదులు పార్టీలోని కార్యకర్తలను నియమించడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర కొన్ని లక్షల మంది జనాభాలో (సెంట్రల్ హజ్ కమిటీ చట్టం యాక్ట్ నెంబర్ 35 2002 ప్రకారం, సెక్షన్ 18 సబ్ క్లాస్ 3 ప్రకారం ముగ్గురు ఇస్లాం పండితులను కమిటీలో నియమించవలసి ఉండగా, చంద్రబాబు నాయుడు ఆ కోటాలో కూడా తమ తెలుగు దేశం పార్టీ కార్యకర్తలను నియమించి వారిని చంద్రబాబు నాయుడు ఇస్లాం పండితులుగా తెలుపుతూ కమిటీలు నియమించడం, ఇస్లాం పండితులను (స్కాలర్స్)ను అవమానించడమేనని రాష్ట్ర వైసిపి నాయకులు సయ్యద్ గౌస్ మోహిద్దీన్ అన్నారు. తొలిసారి హజ్ యాత్ర చేసే యాత్రికులకు హజ్ పవిత్ర కార్యాలు సక్రమంగా నిర్వహించడం కొరకు, అక్కడ మక్కాలో తప్పిదాలు జరగకుండా పరిపూర్ణంగా యాత్ర పూర్తి చేసేందుకు ఇక్కడ తర్ఫీదు నిచ్చి పంపించేందుకు సెంట్రల్ యాక్ట్ ప్రకారం సబ్ క్లాస్ 3లో ముగ్గురు ఇస్లాం పండితులను (ముఫ్తీ, ఆలిం, హాఫీజ్) కమిటీలో నియమించాలనే నిబంధనలను తుంగలో తొక్కి దానికి బదులుగా టిడిపి పార్టీ కార్యాలయంలో పనిచేసే రిసెప్షనిస్ట్, పార్టీ కార్యకర్తలను వారి స్థానంలో నియమించడం ఇస్లాంను, హజ్ యాత్రను అవహేళన చేయడమే. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 38ని రద్దుచేసి సబ్ క్లాజ్ నెంబర్ 3లో అర్హులైన ఇస్లాం పండితులను నియమించి కొత్త జీవోను జారీ చేయవలసిందిగా, కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## టిడిపి పట్టణ అధ్యక్షుని ఎన్నికపై నాయకుల సమావేశం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సిఎస్ పురం పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు నియామకంపై మంగళవారం మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య అధ్వర్యంలో పట్టణ టిడిపి నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ టిడిపి నాయకులు కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ పార్టీ కార్యక్రమాలు అదేవిధంగా ప్రభుత్వ పథకాలు ప్రజలకు వివరిస్తూ సమర్ధవంతంగా నిర్వహించే కష్టపడి పనిచేసే వారు అధ్యక్షుడుగా ఉండాలని నాయకులు సూచించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడుగా పలువురు పోటీపడటంతో అధ్యక్ష నియామకాన్ని వాయిదా వేస్తున్నట్లు విషయాన్ని ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి దృష్టికి తీసుకువెళ్లనున్నట్లు నాయకులు తెలిపారు. ఈసమావేశంలో మండల టిడిపి అధ్యక్షుడు బి.వెంగయ్య, సర్పంచ్ శ్రీరాంపద్మావతి, ఉపసర్పంచ్ పి.నరసయ్య, నాయకులు జె.లక్ష్మీదేవి, యన్.సి.మాలకొండయ్య, సంగిశెట్టి వెంకటేశ్వర్లు, బొబ్బూరి రమేష్, మన్నేపల్లి కార్తీక్ నాయుడు, తోట చిన్నా, బత్తుల వెంకటాద్రి, యస్.వెంకటేశ్వర్లు, మణి, బందారు వెంకటరామయ్య, తోట వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్లు పలువురు పట్టణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కూలీల సమస్యలు పరిష్కారానికి కృషి

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని ఉపాధి హామీ కూలీలు సమస్యలను అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామని యూనియన్ నాయకులు థామస్, ప్రసాద్, వెంకట రెడ్డి తెలిపారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్‌ల నూతన కార్యవర్గంను మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల ఫీల్డ్ అసిస్టెంట్‌ల అధ్యక్షులుగా మున్నంగి థామస్, ఉపాధ్యక్షులుగా చిమ్మిరి రాజేంద్ర ప్రసాద్, ట్రెజరర్‌గా గజ్జెల వెంకట రెడ్డిని ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గంను మెట్లు, ఎన్.ఆర్.జి.ఈ.ఎస్ సిబ్బంది అభినందించారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



కొమరోలు, మేజర్ న్యూస్: మండల పరిధిలోని దద్దవాడ గ్రామపంచాయతీ కంకరవారి పల్లె గ్రామానికి చెందిన పక్షవాతంతో మంచానికే పరిమితమైన మట్టెమల్ల సుజాత అనే బాధిత కుటుంబానికి మంగళవారం నాడు అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బోనేని వెంకటేశ్వర్లు ఆర్థిక సహాయం అందజేశారు. బాధితురాలు పక్షవాతంతో మంచానికే పరిమితంగా భర్త కాశయ్య కాలు విరిగి కుటుంబం జరగడానికి ఎటువంటి పనులు చేసుకోవడానికి వీలు లేని పరిస్థితుల్లో ఇంటికే పరిమితమైన విషయాన్ని తెలుసుకున్న అమ్మ ఫౌండేషన్ గుర్తించి కుటుంబ ఖర్చుల నిమిత్తం పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది. అలాగే ప్రభుత్వం ద్వారా ఏదైనా సంక్షేమం అందించడానికి అయినా లేదా ఏదైనా సహాయం కావాలన్నా తమ వంతు సహకారం ఫౌండేషన్ ద్వారా అందిస్తామని బోనేని తెలియజేశారు. తమ పరిస్థితి తెలుసుకొని తమకు ఆర్థిక సహాయాన్ని అందజేసిన అమ్మ ఫౌండేషన్కు బాధిత కుటుంబం ప్రత్యేకంగా కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ సభ్యులు భోపాల్ యాదవ్, నారాయణ, కాశిరావు, మల్లికార్జున్ రెడ్డి, బాల వెంకటరెడ్డి,కృష్ణ, నరసింహ, బాలసుబ్బయ్య, పీరయ్య, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

## బూత్ స్థాయి అధికారులకు అవగాహన



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పురపాలక సంఘ కార్యాలయం కౌన్సిల్ హాల్‌లో నియోజకవర్గ ఎన్నికల బూత్ స్థాయి అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బాపట్ల రెవిన్యూ డివిజనల్ అధికారి పి.గ్లోరియా ముఖ్యఅతిథిగా హాజరై పలు అంశాలపై వివరణ తెలిపి పలు సూచనలు చేశారు. మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథరెడ్డి, బాపట్ల తహసీల్దార్ షేక్ సలీమా, కర్లపాలెం తహసీల్దార్ సుందరమ్మ, పిట్లవానిపాలెం తహసీల్దార్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో బాపట్ల యువకుడి మృతి



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం బేతని కాలనీ కు చెందిన బోడాటి కిరణ్ కుమార్ గుంటూరు జిల్లా పొన్నూరు నియోజకవర్గం చేబ్రోలు మండలం పరిధిలో జి బి సి రహదారిపై ప్రమాదానికి గురై మృతి చెందాడు. కిరణ్ వృత్తిరీత్యా ఏపీ 07 టి సి 9694 నెంబర్ గల ఆటో బాపట్ల బస్టాండ్ నుండి ఇంజనీరింగ్ కాలేజ్ వరకు విద్యార్థులను కళాశాలకు తీసుకు వెళ్తూ జీవనం సాగిస్తుంటాడు. మంగళవారం గుంటూరుకు బాడుగ రావటంతో వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో పశువుల దాన తౌడు లోడుతో ఎదురుగా వస్తున్న టాటా ఏస్ వాహనం ఢీకొని ఘటన స్థలంలోనే మృతి చెందాడు. చేబ్రోలు పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పంచనామాల నిమిత్తం గుంటూరు సర్వజన ఆసుపత్రికి తరలించారు.

## ఆహార నాణ్యత లేకుంటే చర్యలు తప్పవు

చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల్లో మంగళవారం ఆహార భద్రత అధికారులు తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా పలు రెస్టారెంట్లు, బిర్యానీ పాయింట్లలో ముమ్మురంగా పరిశీలించారు. ఈ క్రమంలో కిచెన్లలో నిల్వ ఉంచిన మాంసాహార పదార్థాలు, ఆహార పదార్థాలు గుర్తించారు. కిచెన్ పరిసరాల్లో అపరిశుభ్రతపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉదయం నుండి సాయంత్రం వరకు సాగిన తనిఖీల్లో కొందరు నిర్వాహకులకు నోటీసులు అందజేశారు. నిల్వ పదార్థాలు ప్రజలకు అందిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని గరికపాటి ప్రభాకరరావు, ప్రణీత్‌లు హెచ్చరించారు. కార్యక్రమంలో దాసరి ఇమ్మానుయేల్ తదితర సిబ్బంది ఉన్నారు.

## రాశం సతీష్‌కు ఎమ్మెల్యే ముత్తుముల ఘన నివాళి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని ముండ్లపాడు గ్రామంలో మంగళవారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందిన రాశం సతీష్ మృతి పట్ల గిద్దలూరు శాసన సభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి విచారం వ్యక్తం చేస్తూ వారి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. వారితో పాటు స్థానిక నాయకులు, మండలం నాయకులు నివాళులు అర్పించారు.

## మనమిత్ర సర్వేను ఎంపిడిఓ పరిశీలన



కొమరోలు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం మనమిత్ర అనే కార్యక్రమం ద్వారా వాట్సప్ గవర్నెన్స్ ను ప్రతిష్టాత్మకంగా ప్రజల చేతిలో ప్రభుత్వం ఉండే విధంగా తయారు చేసిందని అందులో భాగంగా మనమిత్ర సర్వేను మండలం అంతా వేగవంతంగా నిర్వహించడానికి మంగళవారం నాడు ఎంపీడీవో సయ్యద్ మస్తాన్‌వలి అల్లినగరంలో పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనమిత్ర సర్వేలో భాగంగా 9552300009 నెంబర్ను వాట్సాప్‌లో యాడ్ చేసుకుని హాయ్ చెప్పినట్లయితే అనంతరం ప్రభుత్వం ద్వారా అంది సుమారు 200 రకాలైన సేవలను వినియోగించుకునే దానికి అవకాశం ఉంటుందని, అందుకోసమే ప్రతి ఒక్క కుటుంబానికి మన మిత్రులు మెంబర్స్‌గా చేయడానికి సిబ్బంది త్వరితగతిన సర్వేను చేసి వెంటనే యాడ్ చేయాల్సి ఉందని సూచించారు. అలాగే సైబర్ క్రైమ్ గురించి కూడా ప్రజలకు అవగాహన కల్పించాలని సిబ్బందికి తెలియజేశారు.

## తూగుట్ల వారి వివాహ మహోత్సవానికి హాజరైన వెన్నా



పొదిలి ,మేజర్ న్యూస్: స్థానిక విశ్వనాధపురంలో మంగళవారం తూగుట్ల లక్ష్మీ నరసారెడ్డి,సుమతిల కుమార్తె వివాహ మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వివాహ మహోత్సవ వేడుకల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వెన్నా హనుమారెడ్డి, మర్రిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి, మండల టిడిపి కన్వీనర్ మీగడ ఓబులరెడ్డిలు పాల్గొని నూతన వధూవరులు భువన చంద్రిక, నాగార్జునరెడ్డిలకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు.

## కష్టజీవుల పార్టీ సిపిఐ: ఘనంగా పార్టీ కోయ శాఖ మహాసభ

మార్కాపురం, మేజర్‌న్యూస్: అట్టడుగు వర్గాలకు, కష్టజీవులకు అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం రాజీలేని పోరాటాలను కొనసాగిస్తున్న పార్టీ సిపిఐ అని నియోజకవర్గ ఆ పార్టీ కార్యదర్శి అందె నాసరయ్య అన్నారు. ఆపార్టీ కోయశాఖ మహాసభ మంగళవారం స్థానిక పూల సుబ్బయ్య కాలనీలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన నాసరయ్య మాట్లాడుతూ పశ్చిమ ప్రకాశంలో కార్మిక, కర్షక, అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం సిపిఐ అనేక దశాబ్దాలుగా పెద్ద ఎత్తున పోరాటాలు కొనసాగిస్తుందని అన్నారు. పట్టణంలో పూల సుబ్బయ్య కాలనీ, బీసీ కాలనీ, బాపూజీ తదితర ప్రాంతాల్లో కాలనీలు ఏర్పాటులో సిపిఐ కృషి ఎనలేనిదని ఆయన గుర్తు చేశారు. జూలైలో దర్శిలో జరుగు జిల్లా మహాసభ, ఆగస్టులో ఒంగోలులో జరుగు రాష్ట్ర పార్టీ మహాసభలను




విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్కే కాసిం మాట్లాడుతూ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా పెద్ద ఎత్తున పోరాటాలకు శ్రీకారం చుట్టాలని పిలుపునిచ్చారు. సిపిఐ పట్టణ కార్యదర్శి పెద్దన్న మాట్లాడుతూ పట్టణంలో 35వార్డులో పార్టీ శాఖలను విస్తరించాలని, అందుకు అనుగుణంగా ప్రణాళికతో ముందుకు వెళ్లాలని కోరారు. ఈ మహాసభలో పార్టీ నాయకులు ఈ.నరసింహ, జి.అల్లూరయ్య, డి.అల్లూరయ్య, సిద్ధాంతి పెద్దన్న, వెంకటయ్య, మేస్త్రి జి.అల్లూరయ్యలు పాల్గొన్నారు.

## ప్రజా నాయకుడు అన్నా రాంబాబు

వైసీపీ నాయకులు
సయ్యద్ గౌస్ మోహిద్దీన్

మార్కాపురం, మేజర్‌న్యూస్: నియోజకవర్గ ప్రజలకు మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు అవసరం ఇపుడు కనిపిస్తోందని, ఆయన ఓటమి వల్ల జరిగిన నష్టం కూడా ఇపుడు తెలిసోస్తోందని వైసీపీ మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ అన్నారు. ఎన్నికలు ఎపుడొచ్చినా మార్కాపురం ఎమ్మెల్యే అన్నా రాంబాబున్నయేనని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ నిధులు లేకున్నా మార్కాపురం పట్టణంలో షాదీ ఖానా పైకప్పు సొంత నిధులతో నిర్మించిన అన్నా రాంబాబు పేద ముస్లింలకు నీడనిచ్చారని ఆయన కొనియాడారు. మార్కాపురం పట్టణంలో జరిగిన ఓ తిరునాళ్లలో అన్నా రాంబాబు సారథ్యంలో వైసీపీ నేతలు, కార్యకర్తలు మజ్జిగా, మంచి నీళ్ల ప్యాకెట్లు ప్రజలకు ఉచితంగా అందించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలతో నిత్యం ప్రజల్లో ఉండే సేవకుడు అన్నా రాంబాబు అని సయ్యద్ గౌస్ మోహిద్దీన్ కొనియాడారు. ఇలాంటి ప్రజా సేవకుడిని ఎమ్మెల్యేగా ఎన్నుకొంటేనే మార్కాపురం నియోజకవర్గం ఎంతో పురోగతి సాధిస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ నిధులు ఆశించకుండా తన సొంత నిధులతో



ప్రజలకు సేవా చేసే మనస్తత్వం అన్నా రాంబాబుది అని ఆయన పేర్కొన్నారు.

# ఎకానమి

## APPSC, TGPSC గ్రూప్-1, 2, JL, DL

**జననీ సురక్షా యోజన : (జెఎస్‌వై)**

- ప్రారంభం : ఏప్రిల్ 12, 2005
- పేద కుటుంబాలలో సంస్థాగత ప్రసవాన్ని ప్రోత్సహించడం ద్వారా మాతా మరియు శిశు మరణాలను తగ్గించడం ఈ పథకం యొక్క ముఖ్య లక్ష్యం.
- నవజాత శిశువులు, వారి తల్లుల ఆరోగ్యానికి అవసరం అయ్యే ఖర్చుల కోసం ఈ పథకం ద్వారా వారి అకౌంట్లో నేరుగా రూ. 6,000/-లను జమ చేయబడుతుంది.
- తల్లి, పుట్టిన పిల్లలకు సరైన పోషణ, ఆర్థిక భద్రత కల్పించడం ఈ పథకం ఉద్దేశ్యం.

**జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ : (ఎన్‌ఆర్‌ఎల్‌ఎమ్)**

- ఎన్‌ఆర్‌ఎల్‌ఎమ్ అనేది పేదరిక నిర్మూలన ప్రాజెక్టు
- గ్రామీణ పేదలలో స్వయం ఉపాధిని ప్రోత్సహించడం దీని లక్ష్యం.
- ఎన్‌ఆర్‌ఎల్‌ఎమ్ 2011లో ప్రారంభించబడినది.
- దీనిని గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ అమలు చేస్తోంది.
- స్వర్ణజయంతి గ్రామీణ స్వరోజ్‌గార్ యోజనలు పునర్నిర్మించడం ద్వారా ఎన్‌ఆర్‌ఎల్‌ఎమ్‌ను ఏర్పాటు చేసారు.
- స్వయం సహాయక బృందాల అభివృద్ధిపై దృష్టి సారిస్తుంది.
- గ్రామీణ పేదలను సంఘటితం చేయటం పై దృష్టి పెడుతుంది.
- స్వయం ఉపాధికై ఋణ సదుపాయం అందిస్తుంది.
- మార్చి, 29, 2016లో ఎన్‌ఆఱ్‌ఎల్‌ఎమ్ పేరును దీనదయాళ్ అంత్యోదయ యోజన - జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ (డిఎవై-ఎన్‌ఆర్‌ఎల్‌ఎమ్) గా మార్చబడింది.

**సాంద్ర వ్యవసాయ జిల్లా కార్యక్రమం (ఇంటెన్సివ్ అగ్రికల్చరల్ డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం - ఐఏడిపి) :**

- 1960 సంవత్సరంలో ఇంటెన్సివ్ అగ్రికల్చర్ డెవలప్‌మెంట్‌లో మొదటి ప్రధాన ప్రయోగంగా ఐఎడిపి ప్రారంభించబడినది.
- వ్యవసాయ ఉత్పత్తిని పెంచడానికి 1960లో ప్రారంభించబడినది.
- ఈ కార్యక్రమాన్ని ప్యాకేజీ ప్రోగ్రాం అని కూడా పిలుస్తారు.
- వ్యవసాయ ఉత్పత్తిని పెంచి రైతుల ఆదాయాన్ని పెంచడం ముఖ్య లక్ష్యం.
- రైతులకు రుణాలు, విత్తనాలు, ఎరువులు, నీటిపారుదల మరియు ఇతర ఇన్‌పుట్‌లను అందించింది.
- శిక్షణ మరియు మార్కెటింగ్ మద్ధతుపై కూడా దృష్టిని సారించింది.
- ఈ కార్యక్రమానికి ఫోర్డ్ ఫౌండేషన్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులను సమకూర్చాయి. సహకార పరపతి సంస్థలు, వాణిజ్య బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు మొదలైన మూలాల ద్వారా ఆర్థిక సహాయం అందించబడినది.
- ఐఎడిపిలో శిక్షణ ఒక కీలకమైన భాగం. రైతులు మెరుగైన మరియు ఆధునిక వ్యవసాయ పద్ధతులను సమర్థవంతముగా ఉపయోగించుకునేలా దోహద పడింది. తద్వారా భారతదేశంలో హరితవిప్లవానికి పునాది వేసింది.
- సాధారణంగా ప్యాకేజీ కార్యక్రమంగా పిలువబడే ఐఎడిపి 1960-61లో మూడు జిల్లాలలో,



1962-63లో నాలుగు జిల్లాలలో ప్రారంభించ బడినది. ఈ ఏడు జిల్లాలు క్రింది విధముగా ఉన్నాయి.

1. తంజావూరు - తమిళనాడు
2. పశ్చిమ గోదావరి - ఆంధ్రప్రదేశ్
3. షహబాద్ - బీహార్
4. రాయ్‌పూర్ - మధ్యప్రదేశ్
5. అలీఘర్ - ఉత్తరప్రదేశ్
6. లూథియానా - పంజాబ్
7. పాలి - రాజస్థాన్

- ఈ కార్యక్రమం ద్వారా వరి, గోధుమ, మొక్కజొన్న పంటల దిగుబడి గణనీయంగా పెరిగింది.

**సాంద్ర వ్యవసాయ ప్రాంతాల కార్యక్రమం (ఇంటెన్సివ్ అగ్రికల్చరల్ ఏరియా ప్రోగ్రామ్ - ఐఎఎపి) :**

- ఐఎఎపి అనగా ఇంటెన్సివ్ అగ్రికల్చరల్ ఏరియా ప్రోగ్రామ్.

1964లో ప్రారంభించబడినది.

- మెరుగైన పద్ధతులు, మరియు భౌతిక, సామాజిక మరియు సంస్థాగత కారకాల కలయిక ద్వారా వ్యవసాయ ఉత్పత్తిని పెంచడం కార్యక్రమ ముఖ్య లక్ష్యం.
- దేశంలోని సాగు విస్తీర్ణంలో 20-25% వరకు ఇంటెన్సివ్ వ్యవసాయ అభివృద్ధి కిందకు తీసుకురావటానికి ఈ కార్యక్రమం రూపొందించబడినది.
- గోధుమలు, వరి, మినుములు, పత్తి, చెరకు, బంగాళదుంపలు, పప్పులు మొదలైన పంటలపై దృష్టి సారించింది.
- ఐఎడిపి విజయవంతం అయినందున దీనిని 114 జిల్లాలకు విస్తరించి ఐఎఎపిగా మార్చబడింది. ఈ పథకంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి ఏడు జిల్లాలను ఎంపిక చేసారు. అవి

1. కరీంనగర్, 2. వరంగల్
(3) మహబూబ్‌నగర్
(4) తూర్పుగోదావరి
(5) పశ్చిమ గోదావరి
(6) కృష్ణ
(7) గుంటూరు.



ఎం.అన్నారెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ
హనుమకొండ.